# వృద్ధులకు ప్రేమను పంచాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



2లో...

కరీంనగర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త: వృద్ధుల కోసం వారి పిల్లలు వీలైనంత సమయాన్ని కేటాయించాలని, వారికి ప్రేమను పంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు.


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 2, అక్టోబర్ 2024 | 16 పేజీలు


# ప్రారంభమైన పూల పండుగ



నేటి నుంచి బతుకమ్మ సంబరాలు

ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభం

ఊరు వాడల్లో బతుకమ్మ ఉత్సవాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు బుధవారం నుండి ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మహిళలు సన్నాహాలు చేస్తున్నారు. ప్రకృతిని పరవసింపజేసే పూలను కొలిచే సాంప్రదాయం ప్రపంచంలో మరెక్కడా లేకుండా తెలంగాణలో రంగురంగుల పూలతో బతుకమ్మలను ఆరాధించడం ఆనవాయితీ. బతుకమ్మ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు మహిళలు సంసిద్ధమయ్యారు. ఊరువాడ, వీధి వీధుల్లో బతుకమ్మ ఆట పాటలతో మారుమ్రోగించనున్నారు. బతికించే అమ్మ.. బతుకునిచ్చే అమ్మ.. బతుకమ్మ.. తెలంగాణ పడతులకు ఆరాధ్య దైవం బతుకమ్మ.

2లో...

# నైఋతి దంచింది నిండా ముంచింది

రోడ్డునపడ్డ వేలాది కుటుంబాలు.. వేల కోట్లకు పైగా నష్టం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: భారతదేశంలో వేసవికాలం ముగిసిన తరుణంలో జూన్ మాసం ప్రారంభంలో నైఋతి పవనాలు కేరళ దిశగా దేశంలోకి ప్రవేశించి, దేశవ్యాప్తంగా నేలను నమ్ముకుని బతుకుతున్న రైతన్నలకు జూన్ మాసంలో పడే తొలకరి జల్లులు రైతులను ఆశలో పల్లకిలో ఊరేగిస్తాయి. అందనంత ఎత్తుకు తీసుకెళ్తాయి. ఈ సంవత్సరం దేశంలో నిన్నటితో నైఋతి పవనాలు ముగిశాయి. నాలుగు మాసాలుగా నైఋతి పవనాలకు తోడు.. తొమ్మిది అల్పపీడనాలు వాయుగుండంగా మారి దేశంలోని అనేక రాష్ట్రాలను వరదలతో ముంచెత్తి.. జనజీవితాలను అతలాకుతలం చేశాయి.

2 లో..



(ఫైల్ ఫోటో)

# మా గోడు ఆలకించండి సారూ..!

మారు పేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య పరిష్కరించేదెప్పుడో..?

విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల బైఠాయింపు



2లో...

రామగిరి-ప్రభాతవార్త: గత 15 సంవత్సరాల నుండి సింగరేణి సంస్థలో ఉద్యోగం చేయాలనే కోరిక అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. సింగరేణి మారు పేర్ల, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య కు 15 సంవత్సరాల నుండి మోక్షం లభించడం లేదు. సింగరేణి సంస్థలో భూ నిర్వాసిత గ్రామాల కింద ఎంపికై 30 సంవత్సరాలుగా సింగరేణి లో సేవలందించి అనారోగ్య కారణాల వలన కార్పోరేట్ మెడికల్ బోర్డు చే మెడికల్ ఇన్వాలిడేట్ అయి, డిపెండెంట్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న 200 మందికి పైగా కార్మిక పిల్లల కుటుంబాల పై విజిలెన్స్ డిపార్టుమెంట్ కన్నెర్ర జేసింది.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

2లో...

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి

రెండు పడకల గదులు పంపిణీ చేయాలి

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త: ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.



## నైఋతి దంచింది.. నిండా ముంచింది

**మొదటి పేజీ తరువాయి...**

తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ, ఆ ంధ్రప్రదేశ్‌లో వరదల వల్ల జరిగిన అపారనష్టం ప్రకృతి బీభత్సం అని చెప్పుకోవాలా..? మానవ తప్పిదాలు అని చెప్పుకోవాలా..? ఇంక నేటికి సంశయంగానే మిగిలిపోయింది. దేశ వ్యాప్తంగా గడిచిన నాలుగు మాసాల కాలంలో 868 మిల్లీమీటర్లకు గాను.. 934.8 మిల్లిమీటర్లు కురిసినట్లు వాతవారణ శాఖ గణంకాలు వెల్లడించాయి. కేవలం గత సంవత్సరం కంటే.. 8శాతం వర్షపాతం అధికంగా నమోదైనట్లు వాతవారణ శాఖ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాలలో సాధారణం కంటే 18.6 శాతం అధిక వర్షాలు కురియడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, అస్సాం, మేఘాలయ, ఉత్తరఖాండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, త్రిపుర రాష్ట్రాలలో ఒక్కసారిగా కురిసిన భారీ వర్షాలకు కేరళ, ఆం ధ్రప్రదేశ్ లాంటి ప్రాంతాలలో వరదలు బీకరంగా ముంచెత్తడంతో లక్ష కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. హైద్రాబాద్ నగరంలో కాలనీలు మునిగిపోయి, నాళాలు కొట్టుకుపోయి, కార్లు, మోటర్ బైక్‌లు, భారీ వాహనాలు నీటిలో మునిగిపోగా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీగా పడిన వర్షాలకు నల్లరేగడి నేలల్లో పత్తి పంట కొంత మేరకు నష్టం జరిగిన, చౌక నేలల్లో పత్తి పంటలు నీట మునిగి ఎర్రబారిపోయాయి. వరి, మొక్కజొన్న మిరప, కూరగాయల పంటలు పూర్తిగా నీట మునిగిపోయాయి. కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రాణనష్టం జరగడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనాలకు ఒకటి నుండి మూడో ఫ్లోర్ వరకు భవనాలు నీట మునగడంతో.. జనం తీవ్ర భయభ్రాంతులకు గురైయ్యారు. 15రోజుల పాటు అన్న పానియాల కోసం ఎదరుచూసారు. ఆ సమయంలో కోట్లకు పడగలెత్తిన కోటీశ్వరులు, కూటికి లేని గరిబులు అంత ప్రభుత్వ, ఇతర దాతల కోసం అపాన్నహస్తాలకు చేతులు చాచారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పంటలు తీవ్రంగా నష్టపోవడంతో రైతులు కన్నీరు మున్నీరై నేటికి కంటతడిపెడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో వేలాది కోట్ల రూపాయల పంట నష్టం జరిగిన నేటి వరకు రైతులకు ఆశించిన నష్టపరిహారం అందలేదని వారు లబోదిబోమంటున్నారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో పత్తి సాగు బాగా దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కేరళ లాంటి రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల జరిగిన నష్టానికి 10-15 రూపాయలకు దొరికే కొబ్బరికాయ, నేడు 30-35 రూపాయలకు మార్కెట్‌లో అమ్ముతున్నారు. నూనె గింజల పంటలు వరదల్లో మునిగిపోవడంతో వంట నూనెల ధరలు ఆకాశన్నంటాయి. అల్లం, వెల్లిపాయ, ఉల్లిగడ్డ, ఇతర నిత్యవసర పప్పు దినుసుల ధరలు రెండింతలుగా పెరిగిపోయాయి. దసరా పండుగ సీజన్‌లో ఏ నిత్యవసర వస్తువు కొందామన్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికభారం రెండంతలుగా పెరిగిపోయింది. పంటలు నష్టపోయిన కుటుంబాలు ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘాలు మరో పక్క మొరపెట్టుకుంటున్నాయి. నైఋతి ఋతుపవనాల కోసం ప్రతియేట వర్షాలు పడితే.. చెరువులు, కుంటలు, బావులు నిండితే పంటలు పండుతాయన్న గంపెడు ఆశలతో ఎదురుచూసిన రైతాంగానికి ఆ వరుణదేవుడే కరుణలేకుండా అధిక వర్షాలతో రైతులను ఈసారి నైఋతి పవనాలతో వర్షాలు దంచికొట్టాయి.. రైతంగాన్ని నిండ ముంచాయి. దీనితో ఈ సంవత్సరం రైతాంగం ఖరీఫ్ సీజన్‌లో పెట్టిన పెట్టుబడులు తిరిగిరావడంతో అశాజనకంగా ఉందని రైతులు వాపోతున్నారు. నిన్నటితో నైఋతి పవనాల సమయం ముగిసిపోవడంతో రైతులు ఊపిరిపీల్చుకుంటున్నారు.

## వృద్ధులకు ప్రేమను పంచాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను అనుసరిస్తూ, అనుకరిస్తూ ఉంటారన్నారు. వృద్ధులను వారి పిల్లలు ఎలా చూసుకుంటే, భవిష్యత్ తరాలు అలాగే ప్రవర్తిస్తాయని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో వయస్సు ను బట్టి వారు పోషించాల్సి న పాత్ర మారుతూనే ఉంటుందన్నారు. వృద్ధాప్యంలోనూ పిల్లలు, ఆస్తులు వంటి విషయాలను ఆలోచించకుండా వృద్ధులు తమకోసం తాముజీవించాలని అన్నారు. వారి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, వ్యాయమం, ఆహార నియమాలు పాటించాలని సూచించారు. వృద్ధులు వారి ఆస్తులను పిల్లలకు ఇచ్చేటప్పుడు తవకంటూ కొంత ఆస్తిని తమ వద్దే ఉంచుకోవడం మంచిదని సూచించారు. ఎంతో అనుభవం ఉన్న వృద్ధులు సమాజ అభివృద్ధికి మార్గదర్శకాలను సూచించాలని కోరారు. ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ వృద్ధులు, వృద్ధాప్యంలో ప్రశాంతమైన జీవనం గడపాలన్నారు. వృద్ధుల పట్ల పిల్లలు ప్రేమ, వాత్సల్యం చూపాలని సూచించారు. ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ వృద్ధుల సమస్యలకు సంబంధించి తమ వద్దకు వచ్చిన కేసులను ఏ సమయంలోనైనా పరిష్కరిస్తున్నామని తెలిపారు. తాము ఇచ్చిన ఉత్తర్వులను పాటించకపోతే పోలీసు చర్యకు వెనుకాడబోమన్నారు. ఇక నుండి ప్రతి శనివారం వయోవృద్ధుల డేకేర్ సెంటర్‌లోనే వృద్ధుల కేసులను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, వయోవృద్ధుల సంఘాల బాధ్యులు సముద్రాల జనార్ధన్‌రావు, కేశవరెడ్డి, మోసం అంజయ్య,నసీరుద్దీన్, బండ సత్తయ్య పాల్గొన్నారు.

## ప్రారంభమైన పూల పండుగ

**మొదటి పేజీ తరువాయి...**

పూల పండుగ బతుకమ్మ. అంతేకాదు ఆట పాట కోలాటాల పండుగ. అన్నిటికి మించి ఆడపిల్లల ఆటవిడుపు పండుగ. ఏడాది పొడవునా అత్తవారింట గడిపే ఆడపిల్లలను తప్పనిసరిగా పుట్టింటికి తీసుకొచ్చే పండుగ. ఊరు ఊరంతా ఒకేచోట కలుసుకుని సంబరంగా జరుపుకునే పండుగ.ప్రకృతి ఒడిలో విరివిగా పూసే తంగేడు, కట్ల, గన్నేరు, తామర, బీర సీతమ్మ జడకుచ్చులు, అడవి చామంతి, గోరింట, గుమ్మడి, కలువ.. వంటి పూలతో బతుకమ్మను తీర్చిదిద్దుతారు. బతుకమ్మ పుట్టుపూర్వోత్తరాలను తెలిపే అంశాలు బతుకమ్మ పాటలుగా తెలంగాణ మహిళల నోళ్లలో నడయాడుతూనే ఉన్నాయి. ఈ పాటలు,గాథలు బతుకమ్మను పార్వతి దేవిగా, లక్ష్మీదేవి అంశగా, పేరంటాలుగా, సాహస వనితగా ప్రకృతి ప్రతిరూపంగా, శ్రీ చక్ర శోభితగా ఈ గీతాలు అభివర్ణిస్తాయి, ఆరాధిస్తాయి.

**బతికించే అమ్మ బతుకమ్మ...** బతికించే అమ్మ కాబట్టి బతుకమ్మ అయిందని లేదా బ్రతికిన అమ్మ బతుకమ్మ అయ్యిందాని ఇతిహాసిక కథనం ."బతుకమ్మ " తెలంగాణ వ్యవహారికంలో బతుకమ్మగా మారింది.గౌరిదేవి మహిషాసురున్ని వధించి, అలసిపోయి ఆశ్వయుజ మాస శుద్ద పాడ్యమి నాడు స్పృహా కోల్పోతుంది. జనులు ఆమెను ప్రార్ధిస్తూ పాటల రూపంలో వేడుకుంటారు. ఆమె స్పృహా కోల్పైన 9రోజులు ఆమెను స్మరిస్తూ పండగ చేసుకోవటమే ఈ బతుకమ్మ అంతరార్ధమని భక్తులు విశ్వాసం.

**బతుకమ్మ పాటలు భక్తి పారవశ్యం...** ఈ బతుకమ్మ పాటలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. స్త్రీల అంతరంగంలో కదలాడే ఎన్నో భావాలకు ఈ పాటలు ప్రతీకలు. ఈ గీతాల్లో ఎన్నో ఆధ్యాత్మిక, సామాజిక,చారిత్రక,ధార్మిక అంశాలు దాగిఉన్నాయి. ముఖ్యంగా భక్తి పూర్వక భావనలకు, దేవత రూపాల ఆరాధనకు బతుకమ్మ పాటలు నిదర్శనలు. నేటికి లేకలేక పుట్టిన సంతానానికి గాని ఎక్కువ మంది పుట్టి చనిపోయి ఆ తర్వాత పుట్టే బిడ్డకు గాని చల్లగా బ్రతకాలని బతుకమ్మ అని పేరు పెట్టుకుంటారు.

**ఎంగిలిపూవు బతుకమ్మ ..** ఆశ్వయుజ పాడ్యమికి ముందు వచ్చేది పితృ అమావాస్య. ఆ రోజును 'పెత్రమావాస్య'గా ఆనాడు పేర్చే బతుకమ్మను ఎంగిలిపూవు బతుకమ్మగా పిలుస్తారు. ఏ పండగైనా చేయడానికి ముందు పెద్దలను తలచుకోవడం మన సంప్రదాయం. అందుకే పితృ అమావాస్య రోజున పెద్దలను తలుచుకుంటూ మంచి బతుకునివ్వమని వేడుకోవడంగా కూడా కొన్ని ప్రాంతాల్లో కథలుగా చెబుతారు. సాధారణంగా పండగల, వ్రతాలు, నోములలో శుచిశుభ్రతతో వంట చేసి, పూజానంతరం నైవేద్యాన్ని దేవుడికి సమర్పించిన తర్వాత భోజనం చేస్తుంటారు. కాని పెత్రమావాస్య రోజు మాత్రం వంట వార్పు. పూజ, భోజనానంతరం నిమ్మళంగా బతుకమ్మను పేరుస్తారు. గౌరమ్మను చేసి పూజిస్తారు. ఎంగిలిపడ్డాక బతుకమ్మను పూజిస్తారు. కాబట్టి ఈ రోజు పేర్చే బతుకమ్మను 'ఎంగిలిపూవు బతుకమ్మ' అంటారు. దీనిని పెద్దదిగా పేరుస్తారు. ఆ తర్వాత తొమ్మిది రోజులు బతుకమ్మను సాధారణంగా పేరుస్తారు. ఆరవరోజు మాత్రం అరిష్టంగా భావించి ఆడడం మానివేస్తారు. బతుకమ్మను పేర్చి ఆడడంతో పాటు ఆట అనంతరం స్త్రీలు రకరకాల వాయినాలను ఇచ్చిపుచ్చుకుంటారు.

**పెద్దబతుకమ్మ.. సద్దుల బతుకమ్మ..** తొమ్మిదోరోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు. పండుగ సంబరం ఈ రోజు ఎక్కువగా ఉంటుంది. దసరా పండుగ ముందురోజు కావడం వల్ల సెలవులకు పండగకు చేరే కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు, అల్లుళ్లు, మనుమలు, మనుమరాళ్లు, అందరితో ఇండ్లు సొతురాళ్ళను కలసుకొని అప్యాయతలను పంచుకుంటారు. ఎట్టణ దేవాలయాలు ,ప్రత్యేక కూడలిలో,వాడ,వాడల్లో జరిగే బతుకమ్మ సంబరాలలో పలుపంచుకుంటు తమ దైన బాణీలో బతుకమ్మ పాటలను ఆలపించి ఆటపాలతో వేడుకల్లో భాగస్వాములవుతారు.. పంచదారను వేడిగా ఉన్నప్పుడే రొట్టెలతో కలిపి దంచి ముద్దలు కడతారు. వాటిని 'మలిద' లు అంటారు. మలిద ముద్దలు, పులిహోర, పెరుగుసద్ది, పొడుల సద్దులతో కలిపి మొత్తం ఐదు లేక తొమ్మిది రకాల సద్దులు గౌరమ్మకు నైవేద్యం పెడతారు. అందుకే నవమినాటి బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు.

**బతుకమ్మను పేర్చే విధానం...** ముత్యాలపూవు (సోంపూవు), గునుగుపూలను కట్టలుగా కట్టి వాటికి రంగులు అద్దుతారు.ఎర్ర తంగేడు,పచ్చ తంగేడులను సరిగా మడత వేసి పెడతారు. కట్ల,బంతి,చామంతి,మందార,జిల్లేడు,సీత జడకుచ్చులు,గోరింట పూలను తెస్తారు. బతుకమ్మను పేర్చడంలో తంగేడుకే ప్రథమస్థాన ం. ముందుగా ఇత్తడి పళ్ళెంలో గాని,వెదురు సిబ్బిలో గాని గుమ్మడి ఆకులు పరుస్తారు. బతుకమ్మ మధ్య భాగాన నింపడానికి తంగేడు ఆకు, పూల రెక్కలను చిలుకేసే చెట్టు ఆకులను సిద్ధం చేసుకుంటారు. పళ్లెంలో పరచిన గుమ్మడి ఆకుల మధ్య పూల రెక్కలు విడదీసి పరుస్తారు. పళ్లెం లోపలి అంచువెంట తంగేడు పూల వరసను ఆ పైన గునుగు,ఆ పైన సోంపూవు, మళ్లీ ఆ పైన తంగేడు, ఆ పైన బంతి.. ఇలా రంగు రంగు పూలను ఒకదానిపై మరొకదాన్ని వరుసగా పేరుస్తూ, మధ్యలో ఏర్పడిన ఖాళీ ప్రదేశాన్ని ఆకులతో నింపుతారు. వరుసల్లో రకరకాల రంగు పూలను పేర్చుతూ, బతుకమ్మను త్రికోణాకారంలో ఉన్న పూల గోపురం మాదిరిగా తయారుచేస్తారు.బతుకమ్మ శిఖర భాగంలో తంగేడు పూలు పరచి, ఆ పైన గుమ్మడి పువ్వును అందులో పసుపు గౌరమ్మను ఉంచుతారు.వత్తిపత్తిని (పత్తిని పొడవుగా చేసి, మధ్య మధ్య కుంకుమ అద్దుతారు) బతుకమ్మకు నాలుగు వైపులా అలంకరిస్తారు. బతుకమ్మను జంటగా పేర్చడం ఆచారం.వాటిల్లో పెద్దది తల్లి బతుకమ్మ. చిన్నది పిల్ల బతుకమ్మ.ఇలా పేర్చడంలో తల్లి పక్కనే పిల్ల ఉంటుందని,ఉండాలని కోరుకునే స్త్రీ హృదయానికి ఇది ప్రతీకగా నిలుస్తుంది.బతుకమ్మ ఆట, పాటల తర్వాత పడతులు పసుపు కుంకుమలు, వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. సల్లంగ సూడమ్మ బతుకమ్మ అంటూ.. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో బతుకమ్మ పండుగ జరుపుకుంటారు.అయితే జిల్లా జిల్లాకు పండుగ జరుపుకొనే విధానంలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. ఎంతో సంబరంగా ఆటపాటలతో జరుపుకున్న బతుకమ్మలను ఊరి చివర చెరువుల్లో, వాగుల్లో నిమజ్జనం చేస్తారు. పోయిరావమ్మా బతుకమ్మ.. మళ్లీ యేడుకు తిరిగి రావమ్మా! అంటూ పాటలు పాడి సాగనంపుతారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైనా బతుకమ్మ ఉత్స వాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆడపడుచులు ఎంతో సంప్రదాయ పద్దంగా బతుకమ్మ సంబరాలను జరుపుకుంటారు. దసరా సెలవులు కావడంతో మహిళలు పుట్టింటి పిల్లపాపలతో తమ సొంత ఊరికి చేరుకోని సంబరాల్లో పాల్గొంటారు. తన స్నేఎందడిగా ఉంటాయి. ఈ రోజు ఎక్కువ పూలను సేకరించి పెద్ద బతుకమ్మను పేరుస్తారు. మడి కట్టుకొని వంటలు చేస్తారు. వేరుశెనగ, నువ్వులు,కొబ్బరి, పుట్నాలతో పొడులు చేసి అన్నంతో సద్దులు కలుపుతారు.



## ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డుకోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్ పట్టణంలో,గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికి తిరిగి సేకరించాలని దీనికి నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని సూచించారు.సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన,మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు.ఈనెల 8వ తేది వరకు ఇది పూర్తి చేయాలని,9వ తేది స్క్రూటీని ఉంటుందని,10వ తేదిన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు.ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.అనంతరం ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులు ఏఏ జిల్లాలో ఎన్నిఉన్నాయి.? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు.ఆయా ధరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు.ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తిచేసి,త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్నవడ్లకు రాష్ట్రప్రభుత్వం క్వింటాలుకు రూ.500 అదనంగా అందజేయనుందని తెలిపారు.సన్న దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్లలో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని,వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సిఎస్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బి.సత్య ప్రసాద్,అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి,మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్ పయ్ ఆర్డీవోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే విజయ రమణా రావు పరామర్శ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి పరామర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మృతికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## మా గోడు ఆలకించండి సారూ..!

**మొదటి పేజీ తరువాయి...**

కాగా మారు పేర్లు,రెండు పేర్లు ఉన్నాయనే కారణంతో దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్లకు సింగరేణి ఉద్యోగం 15 సంవత్సరాల నుండి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో పెండింగ్ లోనే ఉంది.30 సంవత్సరాలుగా పలు ఏరియాల్లో సేవలందించిన కార్మికుల పిల్లలకు డిపెండెంట్ కింద ఉద్యోగాలు రాక పలుమార్లు సంబంధిత అధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేక పోవడంతో గురువారం స్థానిక ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఆవరణలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.సకాలంలో ఉద్యోగం రాక,నమ్ముకున్న కుటంబసభ్యులకు అండగ నిలవలేని పరిస్థితులు,వెంటాడుతున్న ఆర్థిక ఇబ్బందులు,కుటుంబ పోషణ భారంగా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకోని వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఎలాంటి నిబంధనలు,షరతులు లేకుండా ఉద్యోగాలు కల్పించాలని,ఇప్పటికైనా అధికారులు స్పందించి తమను ఆదుకోని తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా వేడుకున్నారు.అనంతరం ఎస్వోటు జీఎం రఘుపతి కి మెమోరాండం అందజేశారు.

**సిఅండ్ఎండి బలరాం నాయక్ ఆదుకోవాలి : పొన్నం వెంకటేష్ (రామగిరి)**

సరైన ఉద్యోగం లేక కుటుంబ పోషణ భారంగా మారింది.సింగరేణి లో మారు పేర్ల,విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను పరిష్కరించి తమను ఆదుకోవాలి.విజిలెన్స్ పెండింగ్ కేసుల నుండి మాకు ముక్తి ప్రసాదించండి.

**15 సంవత్సరాల నుండి సింగరేణి ఉద్యోగం అందని ద్రాక్ష గానే మిగిలింది : పొన్నం బాలక్రిష్ణ (నాగేపల్లి)**

సింగరేణి లో ఉద్యోగం వరం లాంటిది.విజిలెన్స్ పెండింగ్ కేసుల కారణంగా 15 సంవత్సరాల నుండి సింగరేణి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాను.ఓవైపు అధిక ధరలు,మరోవైపు పిల్లల చదువులు,చాలీచాలని జీతాలతో సతమతమవుతున్న మా జీవితాల్లో వెలుగులు నింపండి.

# వేసవి కాలాన్ని తలపిస్తున్న ఎండ తీవ్రత

### ఉక్కపోతతో అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు

ధర్మపురి,ప్రభాతవార్త : గత కొన్ని రోజుల నుండి ఎండలు మండిపోవడంతో ఎండ తీవ్రత వేసవి కాలాన్ని తలపిస్తుండగా ఉక్కపూతతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.సాధారణంగా సెప్టెంబర్ మాసంలో సాధారణ టెంపరేచర్ నమోదు కావాల్సి ఉండగా సుమారు గత 20 రోజుల నుండి ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వేసవికాలంలో ఉండే ఎండల లాగా వాతావరణం వేడిగా ఉండడమే కాకుండా దానిలో తేమ అధికంగా ఉంటుంది.దాంతో స్థానికులు ఆగస్టు మాసంలో వాడకుండా పక్కకు పెట్టేసిన ఏసీలు,కూలర్లను ప్రతిరోజు వాడుతున్నారు.పాఠశాలల్లో విద్యార్థులు ఉక్కపో తతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు.కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఫ్యాన్లను కూడా ఏర్పాటు చేసే పరిస్థితి లేకుండా పోయింది.ఎండ తీవ్రతతో కొందరు వ్యాపారస్తులు మధ్యాహ్నం వేళలో కొంత సమయం తమ వ్యాపార షాపులను మూసివేసి ఇంట్లో ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు.దసరా పండుగ సందర్భంగా బుధవారం నుండి పాఠశాలలకు సెలవులు ఉండడంతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అమావాస్య రోజు నుండి కొంత చలి మొదలు కావాల్సి ఉండగా ఇలాంటి మండుటెండలను తాము ఎప్పుడూ చూడలేదని వృద్దులు చర్చించుకుంటున్నారు.

# కుటుంబంపై దౌర్జన్యం

### - రాష్ట్ర మానవహక్కుల సంఘాన్ని ఆశ్రయించిన అయోధ్య బాధితురాలు





జగిత్యాల రూరల్,ప్రభాతవార్త : రాయికల్ మండలం అయోధ్య గ్రామం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బడే మానస తమ ఇంటిని అక్రమంగా బత్తిని వెంకటేష్ తనకు అదే గ్రామంలో గల కొట్టెం స్థలం నెంబర్ చూపించి గ్రామ కార్యాలయంలో గరిపట్టి గ్రామపంచాయతీ కార్యదర్శి రాతపూర్వకంగా ఇచ్చిన పర్మిషన్ కాగితంతో మా ఇంటి సరిహద్దులను అందులో పేర్కొంటూ చట్ట వ్యతిరేకంగా సేల్ డిడి 5039/ 2023 లో చేసుకున్నారని మానస తన ఫిర్యాదులో పేర్కొంది.అలాగే ఇల్లు ఖాళీ చేయాల్సిందిగా మానసపై బత్తిని వెంకటేష్ అతని తండ్రి కొమురయ్య అనే వ్యక్తులు బెదిరించడంతో సెప్టెంబర్ 26వ తేదిన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా విషయం తెలుసుకున్న బత్తిని వెంకటేష్ అతని అనుచరులతో రాత్రి సమయంలో బీరు సీసాలతో రాళ్లతో ఇంటిపై దాడి చేశారు.సెప్టెంబర్ 27 తేదిన శుక్రవారం ఉదయం పూట బత్తిని వెంకటేష్ తండ్రి కొమురయ్య అతని అనుచరులు దాదాపుగా పదిహేను మంది అందులో ఇద్దరు మహిళలు అక్రమంగా ఇంట్లో ప్రవేశించి కులం పేరుతో దూషిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తారా అంటూ విచక్షణ రహితంగా దాడిచేసి బల్లపై పెట్టుకున్న పదివేల రూపాయలు తీసుకొని పిడుగుద్దులతో ఇష్టం వచ్చినట్టు కొట్టి అడ్డువచ్చిన నా భర్తను కూడా కంటికి కనిపించని దెబ్బలు తగిలే విధంగా విచక్షణ రహితంగా కొట్టడంతో ప్రాణభయంతో 100కు కాల్ చేయడంతో అక్కడి నుండి వెళ్లిపోయారని తెలిపారు.పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో న్యాయం కోసం మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించడం జరిగిందని తెలిపారు.

## పోత్కపల్లిలో గీత కార్మికునికి గాయాలు

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలం పోత్కపల్లిలో ఈత చెట్టు పై నుంచి పడి గీతా కార్మికునికి గాయాలయ్యాయి. పోత్కపల్లి గ్రామానికి చెందిన నగునూరి శ్రీనివాస్ గౌడ్ అనే గీతా కార్మికుడు వృత్తిలో భాగంగా మంగళవారం ఈత చెట్టు ఎక్కి గీస్తుండగా మోకు జారి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ గౌడ్ కు నడుం భాగంలో గాయాలు అయ్యాయి. కాగా ప్రమాదం గమనించిన తోటి గీతా కార్మికులు 108 అంబులెన్స్ లో తరలించగా మెరుగైనా వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం స్పందించి గీతా కార్మికునికి కుటుంబానికి వెంటనే ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు

## అనారోగ్యంతో బాధపడుతూ ఒకరు మృతి



జగిత్యాల రూరల్,ప్రభాతవార్త : జగిత్యాల రూరల్ గ్రామానికి చెందిన పెండం రవి(25) మృతి చెందాడు. మృతుడికి కొంత కాలం క్రితం బైక్ ఆక్సిడెంట్ కాగా అప్పటి నుండి శరీరంలో మార్పులతో ఇబ్బంది పడుతుండగా ఆదివారం రాత్రి ఇంట్లో రక్తం వాంతి చేసుకొని చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడికి భార్య మమత(30) కుమారుడు రాజు(9) ఉన్నారు.భార్య మమత మానసిక పరిస్థితి కూడా బాగులేకపోవడంతో బాలుని దీన పరిస్థితి చూసి గ్రామస్తులు కన్నీరు మున్నీరు అయ్యారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు



బుగ్గారం,ప్రభాతవార్త : బుగ్గారం కళ్యాణి టెక్నో స్కూల్ మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు చేరుకొని వివిధ రంగుల పూలను బతుకమ్మ పేర్చి ఉత్సాహంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్,రెహమాన్, ఉపాధ్యాయులు, బిసగోని,రవి,టీచర్స్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



ధర్మపురి,ప్రభాతవార్త : ధర్మపురి మండలం రాజారం గ్రామంలో వీరబత్తిని శ్రీనివాస్ అనే రైతుకు చెందిన గేదె మంగళవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఓ స్థలం కోసం ఏర్పాటు చేసిన కంచెకు సర్వీస్ వైర్ ద్వారా విద్యుత్ సరఫరా కావడంతో మేత కోసం వెళ్లిన గేదె కంచెను దాటుతుండగా విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.సుమారు 50 వేలు విలువచేసే గేదె చనిపోవడంతో సదరు రైతు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

## వరద కాలువలో గల్లంతైన కొదురుపాక వాసి

### - గజ ఈతగాళ్ళతో గాలించిన దొరకని ఆచూకీ



బోయినిపల్లి, ప్రభాత వార్త: బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన నాగుల కిషన్ మంగళవారం వరద కాలువలో పడి గల్లంతెయ్యాడు. గజ ఈతగాళ్ళతో గాలించిన కిషన్ ఆచూకీ దొరకలేదని ఎస్ఐ పృథ్వీ గౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.... కొదురుపాక గ్రామానికి చెందిన నాగుల కిషన్ నిత్యం ఎప్పటిలాగే వ్యవసాయ పనులకు వెళ్ళాడు. వ్యవసాయ మోటార్ పనిచేయక పోవడంతో తన స్నేహితులతో కలిసి వరద కాలువ లో ఉన్న వ్యవసాయ మోటార్ కి మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై వరద కాలువలో పడి గల్లంతయ్యాడని అన్నారు. గల్లంతైన వ్యక్తిని వెతకడం కోసం గజ ఈత గాళ్ళు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సంఘటన స్థలాన్ని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీం

# నేరాలు-దారుణాలు

## అనుమానస్పదస్థితిలో గర్భిణీ మృతి

### -అత్తింటి వారే హత్య చేశారని బంధువుల ఆరోపణ
### -పోలీసుల అదుపులో భర్త
### -పరారీలో చిన్నత్త,యరాలు
### -నిమ్మపల్లిలో ఘటన



కోనరావుపేట,ప్రభాతవార్త: అత్తవారింటిలో అనుమానస్పదస్థితిలో గర్భిణీ మృతి చెందిన ఘటన కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అల్లెపు జ్యోతి(23) అనే రెండు నెలల గర్భిణీ అనుమానస్పదస్థితిలో మృతి చెందింది. నిజామాబాద్ జిల్లా గుండారం గ్రామానికి చెందిన శాయమ్మ-ఎల్లయ్య దంపతుల రెండో కూతురు జ్యోతిని నిమ్మపల్లి గ్రామానికి చెందిన అల్లెపు మల్లయ్య కుమారుడు శ్రీనివాస్ కాట్న కానులు ఇచ్చి,2021లో వివాహం జరిపించారు. వీరికి మాన్విత(3) కూతురు,హిరణ్య 18 నెలల కూతురు ఉండగా, ప్రస్తుతం జ్యోతి రెండు నెలల గర్భవతి. గత కొంత కాలంగా అత్తింటి వారు మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడడంతో పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 17న మద్యం సేవించి, జ్యోతిని కొట్టడంతో తల్లిగారింటికి వెళ్లింది.తిరిగి కాపురానికి వెళ్లని జ్యోతి తల్లిదండ్రుల ముందు బోరుమంది. తల్లిదండ్రులు నచ్చజెప్పి మనుమరాండ్లతో కలిపి శ్రీనివాస్ వెంట పంపించారు. తన కూతురు సంసారం సాఫీగా సాగుతోందనే సంతోషంలో ఉన్న తల్లిదండ్రులకు మంగళవారం ఉదయం అల్లుడు శ్రీనివాస్ ఫోన్ చేసి జ్యోతి మృతి చెందిందనీ చెప్పడంతో, బంధువులతో కలిసి నిమ్మపల్లి వచ్చి, చూడగా తన కూతురు అనుమానస్పదస్థితిలో మృతి చెంది ఉంది. తన మెడపై, తొడ, కుడి కన్ను చెప్ప పై కమిలిన గాయాలు ఉన్నాయి. ఎడవైపు నోసలు ఉబ్బిన గాయాలు ఉన్నాయి. దీంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు భర్త శ్రీనివాస్, మామ మల్లయ్య, అడపడచు మల్లవ్వ, చిన్నత్త అల్లెపు రామవ్వ, యరాలు అల్లెపు వసంతలే హత్య చేశారని ఆందోళనకు దిగారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బందోబస్తు నిర్వహించారు. అప్పటికే చిన్నత్త,యరాలు పరారీలో ఉండగా, భర్త శ్రీనివాస్ పోలీసుల అదుపులో ఉన్నాడు. కాగా తండ్రి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఎస్సై కిరణ్‌కుమార్ ఘటన పై దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు దాటుతుండగా ఆర్టీసి బస్సు ఢీ

### - వ్యక్తి దుర్మరణం



బోయినిపల్లి, ప్రభాత వార్త: బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో సోమవారం (30వతేదీ)న రాగటి ఎల్లయ్య(56) పాలు తీసుకువద్దామని రోడ్డు దాటుతుండగా ఏపి 29 జెడ్ 3368 నెంబర్ గల ఆర్టీసి బస్సు అగ్రజాత్రగా నడపడంతో ఢీకొట్టింది. తీవ్ర రక్తస్రావంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు మృతుని భార్య ఎల్లవ్వ తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు ఆర్టీసి బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఎస్ఐ పృథ్వీరాజ్ గౌడ్ తెలిపారు.

## నల్ల పోచమ్మ గుడికి విరాళాలు



బోయినిపల్లి, ప్రభాత వార్త: బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో నల్ల పోచమ్మ గుడికి కీర్తిశేషులు రామంచ హనుమాన్ - విజయ లక్ష్మి ఒక లక్ష రూపాయలు గుడి నిర్మాణం కోసం విరాళంగా అంద జేశారు. ఇంకెవరైనా దాతలు ఉంటే విగ్రహాల ప్రతిష్టాపన కోసం విరాళాల రూపకంగా ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కార్మికులకు జీతాలు లేకున్నా.. విగ్రహాలకు నిధుల కేటాయింపా

**- ఎమ్మెల్యే సంజయ్**

కోరుట్ల, ప్రభాతవార్త



మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు లేకున్నా, మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహానికి రూ.21లక్ష నిధులు కేటాయించడం సరికాదని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఎమె ్మల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా రాష్ట్రంలో కూలి ్ఛవేతలు చేసు_్తంటే, కోరుట్లలో ఇష్టారాజ్యంగా కట్టడాలు చేస్తున్నారన్నారు. మాజీ ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు హయంలో పాత బస్టాండ్ ఏరియా అభివృద్ధి చేస్తే, అక్కడ బస్టాండ్ కడతామని మొదలు పెట్టడం సరికాదన్నారు. రైతుబంధు, మహాలక్ష్మీ, పెన ్షన్‌ల పెంపు విషయాలు అడిగే నాధుడే కరువయ్యారన్నారు. కోరుట్ల మున్సిపల్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతం ఇవ్వడం లేదని, రోడ్లు అధ్వాన్యంగా మారాయని, ఇటీవల కురిసిన వర్షాలు గుంతలు ఏర్పాడ్డాయని వాటిని బాగు చేసేందుకు మున్సిపల్‌లో నిధులు లేవు కానీ, విగ్రహ నిర్మాణానికి నిధులెక్కడి నుండి వచ్చాయన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో మున్సిపల్ నుండి రత్నాకర్‌రావు విగ్రహానికి రూ. 21లక్షలు వెచ్చించడం బాధకరమన్నారు. రత్నాకర్‌రావు విగ్రహం పెట్టడానికి కావాలంటే వారిపై గౌరవంతో నా స్వంత డబ్బులు ఇస్తానని, కానీ మున్సిపల్ డబ్బుల నుండి పెట్టొద్దన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఎక్కడ చూసిన కాంగ్రెస్ నాయకుల అరచాకాలు ఎకు ్కవయ్యాయని, మెట్‌పల్లి పాత బస్టాండ్‌లో షెడ్ నిర్మాణం, బస్టాండ్ నిర్మాణం వెంటనే నిలిపివేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు దారిశెట్టి రాజేష్, మోహన్‌రెడ్డి, పేర్ల సత్యం, పొట్ట సురేందర్, ఆడువాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుంది



**- మార్కెట్ కమిటీ చైర్మెన్ అంజిరెడ్డి**

కోరుట్ల, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి రైతుకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, సీయం రేవంత్‌రెడ్డికి దక్కుతుందని మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి అన్నారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, పీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ సుమారు 5లక్షల రైతుల వివరాలు ప్రభుత్వం సేకరించి, నాలుగు విడతలో భాగంగా త్వరలోనే వారికి ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేసి రైతులను పట్టదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతుల గురించి ఏనాడు ఆలోచించని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు. వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ మాటల్లోనే రైతుల మీద ఉన్న కపట ప్రేమ ఆనాడే బయట పడిందని, రైతు నల్ల చట్టాలపై ధర్నా చేసిన రైతులను కార్లతో గుద్ది చంపిన ఘనత బీజేపీ దక్కిందని విమర్శించారు. ఈ సీజన్‌లో పండించిన సన్నవడ్లకు 5వందల బోనస్ చెల్లిస్తుందని, రైతు భరోసా పథకం విధివిధానాలు రూపొందిస్తున్నారని, త్వరలోనే అర్హులైన రైతుల ఖాతాలో నగదు జమ చేస్తుందన్నారు. అర్హులైన వారందరికీ తెల్లరేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు అందజేసి, ఇల్లులేని వారందరికీ ఇందిమ్మ ఇల్లు మంజూరీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ పుల్లూరి వెంకటేష్‌గౌడ్, సభ్యులు దూడ బాపురెడ్డి, అల్లాడి శ్రీనివాస్, మండల యూత్ ఉపాధ్యక్షుడు సైదు గంగాధర్, పల్లపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ అభివృద్ధి పట్ల అవగాహన పెంచుకోండి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అభివృద్ధి పనుల పట్ల అవగాహన పెంచుకోవాలని కోరుట్ల మండల, పట్టణాధ్యక్షుడు కొంతం రాజం, తిరుమల గంగాధర్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల వెటర్నరీ కళాశాల వద్ద దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహాని ్న ఏర్పాటుప చేయడం పట్ల అవహేళనగా మాట్లాడడం సరికాదన్నారు. ఎమె ్మల్యేకు రాజకీయ పరిజ్ఞానం, అభివృద్ధి పట్ల అవగాహన లేదని రుజువయ్యిందన్నారు. జువ్వాడి రత్నాకర్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో కోరుట్లను ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేశారని, అందుకే కోరుట్ల ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు పశువైద్య కళాశాలలు ఉంటే అందులో ఒకటి కోరుట్లదని, అంతటి గొప్ప ఘన కార్యాన్ని సాధించిన నాయకున్ని గౌరవించడం అందరి బాధ్యతన్నారు. ఈ సమావేశంలో నాయకులు మచ్చ కవిత, నయీం, సత్యనారాయణ, నర్సయ్య, రంజిత్, రాజేష్, నజుమొద్దీన్, వెంకటేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపికైన వైష్ణవి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన అండర్ 14,17 జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ధూళికట్ట ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భూసారపు వైష్ణవి ఎంపిక రావడం పట్ల ప్రధానోపా ధ్యాయుడు సదయ్య, పిఈటి శ్రీకాంత్, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు యుగంధర్‌లతో పాటు గ్రామస్థులు అభినందించారు.

# రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలో కోరుట్ల గురుకుల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని కల్లూర్‌రోడ్‌లో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చారు. గంగాధర మండలంలోని కురిక్యాలలో గల ఎస్ఆర్ కళాశాలలో జరిగిన సైక్లింగ్ పోలో పోటీల్లో రాష్ట్ర స్థాయిలో సీనియర్స్ బాయ్స్‌లో మూడవ స్థానం గెలిచారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ బండి బాబు, వాయిస్ ప్రిన్సిపాల్ సుధాకర్, మాసనలు సర్టిఫికేట్లు అందజేసి షీల్డ్ ఇచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ జగన్, అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్వచ్ఛతా హీ సేవా 20241లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి రిసైక్లింగ్ చేయడం, హోం కంపోస్టింగ్ అంశాలపై పాఠశాలల్లో ఉపాధ్యాయుల సహకారంతో ఈ పోటీలు నిర్వహించారు. నగర పాలక సంస్థ సెక్రటరీ రాజు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధూకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సూపర్ వైజర్లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# కోరుట్ల వార్త



## శ్రీదుర్గా నవరాత్రులకు రావాలంటూ ఎమ్మెల్యేకు ఆహ్వానం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీదుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కోరుట్ల ఎమె ్మల్యే సంజయ్‌కుమార్‌ను రావాలంటూ మండలి అధ్యక్షుడు కటుకం గణేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రులు వైభవంగా నిర్వహించుకోవాలని, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి, దేవీ అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. దేవీ నవరాత్రుల్లో తనవంతు పాలు పంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారిశెట్టి రాజేష్, మోహన్‌రెడ్డి, పేర్ల సత్యం, పొట్ట సురేందర్, ఆడువాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలోని లిటిల్ ఫ్లవర్, అసెంప్షన్, లిటిల్ జీనియస్, సాయి జీనియస్, కేరళ, సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలతో పాటూ స్థాయి ప్రభుత్వ బాలికల పాఠశాల, గడి ప్రాథమిక పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు చక్కగా ముస్తాబై పలు రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో నృత్యాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నామైన బతుకమ్మ పండుగను అనాధిగా మన పూర్వీకుల నుండి వస్తున్న సంప్రదాయకమైన పండుగ అన్నారు. భారతదేశంలో మరే ఇతర రాష్ట్రాల్లో చేపట్టిన బతుకమ్మ పండగను మన తెలంగాణలోనే ఘనంగా జరుపుకుంటామన్నారు. గునుక పూలు, తంగెడుపూల, బంతి, చేమంతి వంటి వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడపడుచులంతా అత్తగారింటి నుండి అమ్మగారింటికి చేరుకొని 9రోజుల పాటూ బతుకమ్మ ఆటలాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు జీఎంఎఫ్‌సీ కోర్టు, అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు బిల్డింగ్‌లో అదనపు జేఎంఎఫ్‌సీ కోర్టు, అదనపు జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతూ కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు తస్నీరు హరీష్‌రావు, సుతారి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో హైకోర్టు పోర్టు పోలియో జడ్జీ తుక్కారాంజీకి వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల కోర్టులో పెండన్సీ ఎక్కువ ఉండడం వల్ల అదనపు జేఎంఎఫ్‌సీ కోర్టుని ఇవ్వడానికి హామీ ఇచ్చారని, అదనపు జిల్లా కోర్టు కోసం సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షుడు తోట ఆంజనేయులు, న్యాయవాదులు చిలువేరి రాజశేఖర్, కస్తూరి రమేష్, అనసొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ ఆల్‌సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్స వంను ఘనంగా నిర్వహించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్స వం వేడుకలను రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 46 మందిని పట్టు శాలువాలతో మెమోంటోలు,వయోవృద్దుల చట్టం పుస్తకాలు అందించి సన్మానించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ సమస్యలన్ని సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఏజెన్సీ తో నడుపుతున్న టోల్ ఫ్రీ నెంబర్ 14567ను రద్దుచేసి ఆ స్థానంలో సత్వరమే స్పందించే 100, 104ల వలె ప్రభుత్వ టోల్ ఫ్రీ ఏర్పాటు చేయాలని ,వయోవృద్దులకు అన్ని ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందించాలని, హైదరాబాద్‌లో సీనియర్ సిటిజెన్ల భవన్ కోసం 2 ఎకరాల స్థలం కేటాయించి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అన్ని మున్సిపాలిటీల్లో వయోవృద్దులకు డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ నాయకులు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

**- బారాస నేతలు క్షమాపణలు చెప్పాలి**

**- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి డిమాండ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై బారాస వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కేటీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్న బారాస నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సహించరానిదని వెంటనే మంత్రికి క్షమాపణలు వారు చెప్పాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి మండిపడ్డారు.మంగళవారం శోభారాణి జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న నాయకులు మహిళా మంత్రి పట్ల ఇలా మాట్లాడడం సబబేనా అని ప్రశ్నించారు. మెదక్‌జిల్లా ఇంచార్జీగా ఉన్న మంత్రి సురేఖ జిల్లా పర్యటనకు వెళ్లిన సందర్భంలో ఎంపి రఘునందన్‌రావు ఆమె మెడలో నూలు దండ వేస్తే మంత్రిని అవమానించినట్లు బారాస వ్యంగంగా మాట్లాడడాన్ని చూస్తే బిఆర్ఎస్ నాయకులకు మహిళల పట్ల ఎంత గౌరవం ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రజాప్రతినిధులకు గౌరవంగా దండలు వేస్తారన్న బారాస ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కేటీఆర్ నీకు అది కూడా తెలియదా అంటూ



శోభారాణి చురకలంటించారు. బిసి మహిళా మంత్రి సురేఖను వ్యాఖ్యల పట్ల కంట నీరు పెట్టుకుందని ఆమె ఉసురు తగిలి బారాస రాజకీయంగా పతకం కావడం ఖాయమని పేర్కొన్నారు. వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని పోలీసులు కేసు నమోదు చేసి నేతలకు కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని శోభారాణి కోరారు.మహిళల పట్ల మరొక్కసారి ఇటు వంటి సంఘటనలు పునరావృతం అయితే మహిళా శక్తి బల మేంటో బారాస నాయకులకు చూపి స్తామని శోభారాణి హెచ్చరించారు.

# మానస స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో ముందస్తు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. వివిధ రకాల పూలతో వివిధ వస్తువులు పేపర్ కప్స్ , పెన్సిల్స్ , చాక్లెట్స్ , డ్రై ఫ్రూట్స్ , సొంపు పాకెట్స్ సారీ లేస్, లాలిపాప్, కోన్స్ కరెన్సీ , మాంగో లీవ్స్ , బిసికేట్స్ మొదలగు



వాటితోరూపొందించిన 120 రకాల బతుకమ్మలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. విద్యార్థులు తమ తల్లులు, ఉపాధ్యాయులతో కలిసి సంప్రదాయ బతుకమ్మ జానపద పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రజితరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఇది ఎంతోలోతైన సాంస్కృతిక అద్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉందని అన్నారు.ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు,డైరెక్టర్లు రమాదేవి, మౌనిక రావు,శ్రీదర్‌రావు హరిచరణ్‌రావు పాల్గొ న్నారు.

# మన్నెగూడెం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :

తెలంగాణలో జరుపుకునే శక్తివంతమైన తొమ్మిది రోజుల పండుగ బతుకమ్మ ఈ పండుగ ప్రకృతి దేవతను గౌరవిస్తూ రంగురంగుల పూలతో జరుపుకునే సాంప్రదాయం తెలంగాణ ఆడబిడ్డల సొంతం. అలాంటి వేడుకలను భీమారం మండల మన్నెగూడెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం



రోజున ముందస్తుగానే బతుకమ్మ వేడుకలను చాలా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి నులు తమ తల్లిదండ్రుల సహకారంతో రకరకాల పూలతో అందమైన బతుకమ్మలు చేసుకొని రావడం చాలా సంతోషంగా ఉందని,చిన్నతనం నుంచే పిల్లలకు మన సంస్కృతిని పరిచయం చేయడానికి ఈ వేడుకలు ఉపయోగపడుతాయని బతుకమ్మ పాటలు పాడడం ద్వారా పిల్లలకు తెలుగు బాషపై పట్టు దొరుకుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ద్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ ఉపాధ్యాయుల కవిత, రమాదేవి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెలుగని వీధి దీపాలు

**- ప్రమాదాలకు గురవుతున్న వైనం**

**- చిమ్మచీకట్లో బుగ్గారం మండల కేంద్రం**

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో వీధి లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో మండల ప్రజలతో పాటు మండలం నుండి ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు రాత్రివేళలో ప్రమాదాలు గురవుతున్నారు.గ్రామ పంచాయతీ,అధికారులు ఎక్స్ రోడ్ నుండి బుగ్గారం ఊరు చివర వరకు సెంటర్ వీధి దీపాలు ఏర్పాటు చేయక అనేక నెలలు కావస్తుంది.రాత్రి వేళల్లో ప్రయాణం చేయాలంటే ఇబ్బంది కరంగా మారింది.రాత్రివేళల్లో ఎక్స్ రోడ్ వద్ద చిమ్మని చీకట్లు ఉండడంతో ప్రయాణికులు భయబ్రాంతులకు గురవ తున్నారు.ఎక్స్ రోడ్ వద్ద సెంట్రల్ లైటింగ్ సరైన పవర్ కలెక్షన్ సమకూర్చక తరచుగా కరెంటు వైర్ తెగిపోవడంతో ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు పేర్కొంటున్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా వైర్లు బల్బులు సమకూర్చి పర్మినెంట్‌గా కరెంటు ఉండేలా చూడాలని మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంతా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పాముకాటుతో వృద్ధురాలి మృతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన యార రాజమ్మ (70) తన ఇంటిలో ఉండగా సోమవారం రాత్రి పాముకాటు వేసింది. కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు.

## జగిత్యాల వార్త



# గర్ల్స్ హై స్కూల్ బతుకమ్మ సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ప్రతి ఏటా సాంప్రదాయబద్ధంగా జరుపుకునే బతుకమ్మ సంబరాల్లో భాగంగా మంగళవారం స్థానిక గర్ల్స్ హైస్కూల్ ఆవరణలో ముందస్తు బతుకమ్మ సంబరాలు అలరించాయి.విద్యార్థిని విద్యార్థులు ఆకర్షనీయమైన బతుకమ్మలు తయారుచేసి సాంప్రదాయబద్ధంగా అలంకరించారు.అనంతరం బతుకమ్మ పాటలతో ఆటలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జయమ్మ ఉపాధ్యాయులు రజిత శ్రీలత రాధిక ఉమారాణి అనిత,భోనగిరి దేవయ్య రజాక్ రాజేందర్, కమలాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజేంధర్, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అరవింద్‌నగర్‌లో నారాయణ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా నారాయణ పాఠశాలల జీఎం గోపాల్‌రెడ్డి,కరీంనగర్ జోన్ ఎజీఎం చైతన్య రావు,ఆర్ఐ సత్యం రావు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.జీఎం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల పండుగ,ప్రత్యేకంగా పూలతో అమ్మవారిని అలంకరించి 9 రోజులు ఘనంగా జరుపుకుంటారు అని బతుకమ్మ దసరా పండుగల విశిష్టతను వివరించారు.ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ప్రకాష్,అకాడమిక్ మనోజ్ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఏఈవోలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే క్లస్టర్ మొత్తం ఒక ఎఈవో చేయడం కష్టమైంది.కావున ఇట్టి డిసిఎస్ సర్వే కొరకు గ్రామ స్థాయిలో సహాయకులను నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు మా సమస్యలు విన్నవించిగా ఇంకా పరిష్కారం చూపకుండా ఎఇవోలపై డిసిఎస్ సర్వే కొరకు ఒత్తిడి తీసుకువస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఐకాస పిలుపు మేరకు జిల్లా/మండలంలోని ఏఇవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలోని పద్మశాలి సంఘ భవన ఆవరణలో పద్మశాలి సభ్యులు అంతా కలిసి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గ్రామ పద్మశాలి సంఘ గౌరవ అధ్యక్షులుగా భోగ సత్తన్న,అధ్యక్షులుగా నరిమెట్ల సతీష్,ప్రధాన కార్యదర్శిగా కడారి లక్ష్మినారాయణ,ఉపాధ్యాక్షులుగా నరిమెట్ల రాజేష్,కోశాధికారిగా బొద్దుల నర్సయ్య ఎన్నికైనారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ గ్రామంలోని పద్మశాలీల ఉన్నతికి కృషి చేస్తామని,పద్మశాలి సంఘ అభ్యున్నతికి పాటుపడుతామని పద్మశాలీలంతా ఐక్యంగా ఏకతాటిపై ఉండేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో అందరు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# పాత బస్టాండ్‌లోని బస్సు షెల్టర్ పనులను తక్షణమే నిలిపివేయాలి

**మెట్‌పల్లి అర్బన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**

మెట్‌పల్లి పాత బస్టాండ్ వెల్లుల్ల రోడ్‌లో బస్ స్టాప్ నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని మంగళవారం నాడు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. హిందూ స్మశాన వాటిక ఆర్చి కూలగొట్టినప్పుడు మాట్లాడని ఏ పార్టీలు ఇప్పుడు బస్సు షెడ్డు నిర్మించాలని ఓ పార్టీ నిర్మించవద్దని ఒక పార్టీ చెప్పడం విడ్డూరంగా ఉంది అసలు హిందూ స్మశాన వాటిక ఆర్చి తొలగించడం వల్లనే రోడ్డు వెడల్పులో భాగంగా ఖాళీ ప్లేస్ ఉండడం జరిగింది అసలు బస్టాండ్ నిర్మాణం శాస్త్రి విగ్రహం పక్కకు మంచినీళ్ల పాత బావి దగ్గర నిర్మించాలని ప్రపోజల్ ఉంది కావున వెల్లుల రోడ్ బస్‌స్టాప్ నిర్మాణ పనులు రోడ్‌లో నిర్మాణాన్ని నిలిపి వేసి పట్టణ శాఖ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో



కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ పాల్గొన్నారు.

## గిటార్‌లో మెరిట్ సాధించిన మెట్‌పల్లి విద్యార్థిని

**మెట్‌పల్లి అర్బన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**

మెట్‌పల్లి విద్యార్థిని గోరుమంతుల హరిణి హైదరాబాద్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల ఫైన్ ఆర్ట్స్ స్కూల్ మల్కాజ్గిరి ఏదులాబాదులో చదువుతో పాటు గిటారులో ప్రావీణ్యం పొందుతూ ట్రినిటీ కాలేజీ లండన్ వారు నిర్వహించిన గిటార్ ఎగ్జామ్‌లో ఫస్ట్ లెవెల్ సెంకండ్ లెవెల్‌లో మెరిట్ సాధించిన విద్యార్థినికి మంగళవారం సర్టిఫికెట్ అందజేసిన స్కూల్ ప్రిన్సిపాల్ మధులత మేడం వైస్ ప్రిన్సిపాల్ రాములు గిటార్ టీచర్ సత్య ప్రకాష్ స్కూల్ స్టాఫ్, రాష్ట్ర గురుకుల పేరెంట్ కమిటీ సభ్యులు విద్యార్థినిని అభినందించారు. తల్లిదండ్రులు గోరుమంతుల సురేందర్, విజయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర గురుకుల సెక్రెటరీ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేరెంట్ కమిటి అధ్యక్షులు మచ్చ నరసన్న, రామాంజనేయులు, సత్యనారాయణ, సంధ్య, ఋషిదా, వర్ణిక, కృష్ణ ఆంజనేయులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**-బతుకమ్మ పాటలు పాడి సందడి చేసిన చిన్నారులు**

రామగిరి-ప్రభాతవార్త






బుధవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థలకు బతుకమ్మ,దసరా సెలవులు ఉన్న నేపథ్యంలో మంగళవారం ఆయా విద్యా సంస్థల్లో మందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలు ఉట్టిపడేలా రామగిరి మండలం లోని ప్రగతి,కాకతీయ,కృష్ణవేణి పాఠశాలల్లో విద్యార్థినులు, ఉపాద్యాయునిలు,అద్యాపకులు తీరొక్క పులతో బతుకమ్మలను అందంగా తయారు చేసి,పూజలు చేశారు.బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి పాడారు.బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మ ను కొలిచారు.ఈ సందర్భంగా ప్రగతి పాఠశాల ప్రిన్సిపల్ అబ్బు కేశవరెడ్డి,కాకతీయ ప్రిన్సిపల్ వెలిశోజు శ్రీధర్,కృష్ణవేణి ప్రిన్సిపల్ చందుపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు నిర్వహించుకునే అత్యంత అతిపెద్ద పండగ ఈ బతుకమ్మ తొమ్మిది రోజుల పండగ అని అన్నారు.తొమ్మిది రోజులు తీరొక్క పూలు పేర్చి,గౌరమ్మ ను పెట్టి అమ్మవారిగా కొలిచి పూజించి బతుకమ్మల చుట్టూ ఆడి పాడుతూ బతుకమ్మ పండగను జరుపుకుంటారన్నారు.

## వెంకట్రావు పేట పాఠశాలలో పదోన్నతి పొందిన వారికీ సన్మానం

**మెట్‌పల్లి అర్బన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ 11వ వార్డులో



ఉన్న యూ.పి.ఎస్. వెంకట్రావు పేట పాఠశాలలో ఇటీవల పదోన్నతి పొందిన మెట్టుపల్లి మండల విద్యాధికారి మ్యాకల చంద్రశేఖర్ హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన అల్లకట్టు సత్యనారాయణ వెంకట్రావు పేట పాఠశాల నుండి ఇబ్రహీంపట్నం పట్నం డబ్బా పాఠశాలకు వెళ్లిన వీరికి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నతి పొందిన లోకా వెంకట రమణరెడ్డి వెంకట్రావుపేట పాఠశాల నుండి రాజేశ్వర్‌రావు పేట పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా వెంకట్రావు పేట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వసంతరావు, కౌన్సిలర్ కోమిరెడ్డి జ్యోతి - శ్రీనివాస్ అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ మమత, ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య శ్రీకాంత్ పెరంబుదూర్ వికాస్ సరిత, అండాలు మేడంలు అంగన్వాడీ టీచర్ కోల పావని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంబిఏ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



ఎంబిఏ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆదివారం ప్రకటించిన ఎంబిఏ ఫలితాలలో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి మరోసారి రాష్ట్ర స్థాయిలో జిల్లా ఖ్యాతిని నిలిపారు. భవాని 85శాతం, సమీర 75శాతం, శరణ్య 75శాతం, రమ్య 75 శాతం, శిరీష 75శాతం సాధించి అగ్రస్థానంలో నిలిచారు. స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఈ సందర్భంగా విద్యార్థులను డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణిగణేష్, ఎఓ సురేష్, విభాగాధిపతి డాక్టర్ ఆరిఫ్ అభినందించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేషన్, ఎఓ సురేష్, హెచ్ఓడి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ కౌశల్య, రాంమోహన్ రెడ్డి, రమేష్, శ్రీలత, శ్రావణి, సన, అధ్యాపకేతర సిబ్బంది తదితరులున్నారు.

## మెట్‌పల్లిలో సద్దుమనగని బస్ షెల్టర్ వివాదం

**-బస్ షెల్టర్ వద్ద పోలీసుల బందోబస్తు**

**మెట్‌పల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**



మెట్‌పల్లి, పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో బస్‌సెల్టర్ నిర్మాణ విషయమై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య వివాదం మంగళవారం సైతం కొనసాగుతుండగా వివాద స్థలంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్లితే పట్టణలోని వెల్లుల్ల రోడ్ పాత బస్టాండ్ వద్ద సోమవారం ఉదయం బస్‌సెల్టర్ ఏర్పాటు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించగా, సమాచారమందుకున్న బీఆర్ఎస్ నాయకులు వెంటనే అక్కడకు చేరుకొని వాటిని అడ్డుకున్నారు. అదే రోజు సాయంత్రం తిరిగి పనులు ప్రారంభించి ఇనుప స్తంబాలతో బస్‌షెల్టర్ నిర్మాణం చేస్తుండగా, ఖాదీ బోర్డు వారు కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్నారు. దీంతో వివాదం ముదిరి పోలీసులు అక్కడకు చేరుకొని ఎలాంటి గొడవలు జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే రెండు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకొని ఘర్షణ వాతావరణానికి దారి తీసింది. వెంటనే పోలీసులు వచ్చి వారిని అక్కడి నుంచి పంపించారు. అనంతరం రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వచ్చి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ విషయమై వారు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో పోలీసులు బందోబస్తును కొనసాగిస్తున్నారు.

## జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య అధ్యక్ష కార్యవర్గ సభ్యులకు సన్మానం

**మెట్‌పల్లి టౌన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**

కమ్మర్పల్లి మండలంలోని అతి పురాతనమైన పాటి హనుమాన్ దేవాయలంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల జిల్లా నూతన అధ్యక్ష కార్యవర్గంలో ఆర్యవైశ్య నాయకులను ఘనంగా సన్మానం చేసినారు. కుమ్మరవెల్లి ఆర్యవైశ్య సంఘం నూతన అద్యక్షుడైన రమణయ్యను జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి ఘనంగా సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బెజ్జారపు మురళిసార్ రామాలయ వ్యవస్థాపకులు రుకమ్మయ్య సార్ కమ్మర్‌పెల్లి ఆర్యవైశ్య నాయకులు నల్ల గణేష్ గుప్తా ఆమెడ నరేందర్ గుప్తా రాజు వసంత్ మెట్పల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు మైలారం రాంబాబు నాయకులు కోరుట్ల నియోజకవర్గం ఆర్యవైశ్య రాజకీయ ఇంచార్జ్ భాశెట్టి హరీష్ చాడ చందు కట్కం శంకర్ పాపట్టి అమర్నాథ్ తాటిపాముల లక్ష్మిపతి గంప శ్రీనివాస్ దొంతుల లక్ష్మినారాయణ ఎల్మీ రవి కోట కిరణ్ ఎలగందుల జలంధర్ లక్ష్మినరసయ్య చాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

**మెట్‌పల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**



మెట్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్చతాహీ సేవా సఫాయి మిత్ర సురక్ష సివిర్ లో భాగంగా కమిషనర్ మోహన్ సమక్షంలో పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం మున్సిపల్ ఆవరణలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వచ్చే పియఫ్, ఇయస్ఐ, ఇన్సూరెన్స్ స్కీంల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, సిఓ సోమిడి శివ, అశోక్, మెడికల్ ఆఫీసర్ నాగార్జున, హెల్త్ సూపర్‌వైజర్ జగన్నాథం ఏఎన్ఎమ్‌లు శారద, పద్మ, ఆశ వర్కర్స్ రూప, లాస్య, రోజా, ఇతర ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికుల పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఈఈకి సన్మానం

**మెట్‌పల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**



మెట్‌పల్లి ఎస్ఆర్ఎస్‌పి ఈఈ వెంకటేశ్వర్లు పదవీ విరమణ పొందగా ఆయనను మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. గత నాలుగు సంవత్సరాలుగా మెటుపల్లి ప్రాంత రైతులకు సేవలందించి, వరద కాలువలో ఎల్లవేళలా నీటి నిల్వ కోసం కృషి చేసిన ఈఈ వెంకటేశ్వర్లు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కొమ్ముల రాజపాల్ రెడ్డి, ఏషాల శంకర్, పందెం బాలకిషన్, గడ్డం రాజారెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, పాలెపు రాజేందర్ (పిఆర్) రైతులు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో మంగళవారం పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ దుంపటి అంజలిశ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగ నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయంగా రంగురంగుల పువ్వులతో విద్యార్థులు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో, కోలాటాలతో నృత్యాలు చేస్తూ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, గీత, చందన, సువర్ణ, నర్మద, మౌనిక, బి.శైలజ, కే.శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి కేటిఆర్ దిష్టి బోమ్మను కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత అధ్వర్యంలో మంగళవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహిళ అధ్యక్షురాలు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు అధికారం కోల్పోయి మతిభ్రమించినట్లు మాట్లాడడం జరుగుతుందని అన్నారు. మెదక్ జిల్లాలో జరిగిన కార్యక్రమానికి ఎంపి హోదలో వచ్చిన రఘునందన్ రావు హజరయితే పద్మశాలిల సమస్యలు గురించి చెప్పడం కోసం పోగులతో చేసిన దండను మెడలో వేయడం జరిగిందన్నారు. వీడియోను కోంత మంది మతిభ్రమించి వీళ్ళకి షాదిముబారక్ అంటు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. ఆడవాళ్లు ఆర్టీసి బస్సులో డిస్కో డాన్స్‌లు బ్రెక్ డాన్సులంటు ఆడవాళ్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. అధికారం కోల్పోయి మతిభ్రమించి పిచ్చి పిచ్చి మాటాలు మాట్లాడితె మహిళలు ఊరుకోరని ఎక్కడికి వెళ్లిన మహిళలు అడ్డుకోని తగిన బుద్ది చెపుతారని అన్నారు. మహిళల గురించి కాంగ్రెస్ మంత్రుల గురించి ఏమైన సోషల్ మీడియాలో కించిపరిచిన వీడియోలు చేస్తే సహించం అని హెచ్చరించారు. కేటిఆర్ , హరిష్ రావు బేషరతుగా క్షమాపణా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ స్వరుప, గోనె ఎల్లప్ప,అరుణ, రోజా, కాంగ్రెస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజిలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని సెస్ ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ వనజ అధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిధిగా ఇంటర్మిడియట్ విద్యాదికారి శ్రీనివాస్ హజరయ్యరు. గాంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్ధినులు తమ తరగతి గదులను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత అలవాటు చేసుకోవాలని తెలిపారు. మన కళాశాల, మన గ్రామం పరిశుభ్రంగా ఉంటే మన దేశం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఅర్డినేటర్ మదుపు నవీన్ కుమార్, మురళి, సీతరాములు,ప్రవిన్ అఫ్రోజ్ ,సుల్తాన్, గంగరాజు, సునీత, అనిత, భూపాల్,



విద్యార్ధినిలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలి

**-సభ్యత్వ నమోదులో కోనరావుపేట ముందుండాలి**

**-బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ వికాస్**

కోనరావుపేట,ప్రభాతవార్త:



భారతీయ జనతాపార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు శక్తివంచన లేకుండా సైనికుల్లా పని చేయాలని వేములవాడ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ చెన్నమనేని వికాస్ కోరారు. మంగళవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో మండల స్థాయి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి,మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచంలో అన్ని రంగాల్లో దూసుకపోతుందనీ అన్నారు. దేశ ప్రజలు మోడీ పై విశ్వాసంతోనే మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. జాతీయ అధ్యక్షుడు నడ్డా అకాంక్ష మేరకు వేములవాడ నియోజవకర్గంలోని ప్రతి బూత్ లేవల్‌లో 200 వందలకు పైగా సభ్యత్వ నమోదును చేపట్టాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటితేనే, రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడుతుందన్నారు. వార్డు మెంబర్ నుంచి, సర్పంచ్,ఎంపీటీసీ, జట్పీటీసీ, ఎమ్మెల్యే,ఎంపీల వరకు రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ కేవసం చేసుకునేలా గ్రామాల్లో పార్టీ బలోపేతం చేసేలా కార్యకర్తలు పనిచేయాలన్నారు. పార్టీని కార్యకర్తలు అండగా నిలిస్తే, వారికి తాను అండగా నిలిచి, రాజకీయంగా ఎదగడానికి తోడ్పాటు అందిస్తామన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

# వస్త్ర పరిశ్రమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుక వెళ్లి పరిష్కరం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం వస్త్ర పరిశ్రమ అనుబంద సంఘల అసాములు, కార్మికులతో సమీక్ష సమావేశం రాష్ట్ర కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమకు శాశ్వావత పరిష్కరం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి బతుకమ్మ చీరల పెండింగ్ బకాయిలను విడదల చేయడం జరిగిందిని గుర్తి చేశారు. అనంతరం రాష్ట్ర పీసిసి కో ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ చిత్రపటాన్ని



బహుకరించారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల దామోదర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, భాస్కర్, అనుబంధ సంఘుల అధ్యక్షుడుల సాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యలో ఉండే నేత కేకే మహేందర్ రెడ్డి

**- యూత్ కాంగ్రెస్ నాయకులు మునిగల రాజు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మునిగల రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిన ప్రజల మధ్య ఉండే నేత కేకే మహేందర్ రెడ్డి అని అన్నారు. అభివృద్ధి పేరిట బిఆర్ఎస్ నాయకులు సిరిసిల్లలో అనేక అక్రమాలు చేశారని అన్నారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్దమంటూ బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకులు సవాలు విసిరారు. కేకేని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేతలకు లేదంటూ ఫైర్ అయ్యారు. అధికారం కొల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. ప్రజలకు అండగా ఉండాలని, ప్రభుత్వ అధికారులను సమన్వయం చేస్తూ పని చేస్తున్న నేత కేకే మహేందర్ రెడ్డి అని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాల్పంచుకొని సిరిసిల్ల అభివృద్ధికి పాటు పడుతున్న కేకే మహేందర్ రెడ్డిపై అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచామని, రాబోయే



స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సత్తా చాటుతామని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు. ఈ సమావేశంలో లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, గుగ్గిళ్ల శ్రీకాంత్, మోర లక్ష్మిరాజం, ఆసాని సత్యనారాయణ రెడ్డి, కొత్త రవీందర్, సుద్దాల కరుణాకర్, ఎగుర్ల ప్రశాంత్, చెన్నమనేని ప్రశాంత్, సాయి ప్రసాద్, మల్లేశం యాదవ్, ఎడ్ల తిరుపతి, పయ్యావుల శ్రీనివాస్, హమీద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.




# శ్రీకృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త






పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలతో బతుకమ్మను తయారు చేసి బతుకమ్మ పాటలతో అటపాటలు విద్యార్ధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి సంప్రదాయానికి నిదర్శనం అని అన్నారు. విద్యార్ధులుకు తెలంగాణ సంప్రాదాయలపై అవగాహన కలిగేల వేడుకలను నిర్వహించడం జరిగిందని అన్నారు. తెలంగాణ పండుగలు ప్రాముఖ్యత పై వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయిలు, విద్యార్థినిలు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# ఈ నెల 6 నుంచి టెక్స్‌టైల్ పార్క్ బంద్

**- మాంద్యం కారణంతో బంద్ చేస్తున్నాం**

**- పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నల్‌దాస్ అనిల్**

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 01, ప్రభాతవార్త ః

టెక్స్‌టైల్స్ పరిశ్రమలో గత కొద్ది మాసాలుగా తీవ్రమైన మాంద్యం నెలకొనడంతో టెక్స్‌టైల్ పార్క్‌ను బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. పార్క్‌లో



పరిశ్రమలు నడిపించే పరిస్థితి లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు యజమానులు తెలిపారు. మంగళవారం టెక్స్‌టైల్ పార్క్‌లో టెక్స్‌టైల్స్ పార్క్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అద్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ అద్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గత కొన్ని నెలలుగా పరిశ్రమ ఆటుపోట్లపై యజమానులు చర్చించారు. టెక్స్‌టైల్ పరిశ్రమలో మాంద్యం నెలకొనడంతో గత రెండు నెలలుగా అనేక వ్యయ ప్రయసాలకు ఓర్చుకుంటూ నష్టాలు ఎదుర్కొంటూ పరిశ్రమలను నడిపించినట్లు పార్క్ అసోసియేషన్ అద్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ తెలిపారు. ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పార్క్‌లో పరిశ్రమలను నడిపించే పరిస్థితి కనిపించకపోవడంతో ఈ నెల 6 నుంచి బంద్ చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. బంద్ నిర్ణయాన్ని కార్మికులు అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అంకారపు కిరణ్, ఉపాద్యక్షుడు యేముల శ్రీనివాస్, కోశాదికారి ఎల్లె లక్ష్మినారాయణ, సహాయ కార్యదర్శి కట్టెకోల శివ శంకర్, డైరెక్టర్స్ ఆడెపు సూర్య, దొంతుల నర్సింగం, గాజుల శరత్ కుమార్, యజమానులు సామల శ్రీనివాస్, బొద్దుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దార్థ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని సిద్ధార్థ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి ఆట పాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాజ నర్సు మాట్లాడుతూ పూల పండుగను ఘనంగా జరుపుకోవాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎరవెల్లి రాజనర్సు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు తదితరులున్నారు.

# వేములవాడను దర్శించుకున్న దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్





**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడను శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రాన్ని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సర్వేసెస్ డి.కృష్ణ ప్రసాద్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారికి కల్యాణ మండపం వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ శాలువాతో సత్కరించి, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొటోకాల్ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు, పర్యవేక్షకులు తిరుపతి రావు, గడ్డం రాజేందర్ తదితరులున్నారు.

# వేములవాడ ఏరియా ఆసుపత్రికి అరుదైన గౌరవం

- వరుసగా మూడవ సంవత్సరం అవార్డు దక్కించుకున్న వేములవాడ ఏరియా ఆసుపత్రి
- రాష్ట్రంలోనే మొదటి స్థానం - మరింత బాధ్యత పెరిగింది
- సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, ఆర్ఎంఓ డాక్టర్ సంతోష్ చారి

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఏరియా ఆసుపత్రి కాయ కల్ప అవార్డుకు రాష్ట్రంలోనే మొదటి ఆసుపత్రిగా నిలిచింది. వేములవాడ ప్రాంత ప్రజలకు గత 3 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తరుణంలో రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకమైన కాయకల్ప అవార్డును ప్రతి సంవత్సరం దక్కించుకోవడం విశేషం. రాష్ట్రంలో దాదాపుగా 100 ఏరియా ఆసుపత్రులు ఉండగా, మూడు అంచల విధానంలో ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. ప్రధానంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, సిబ్బంది పని తీరు, వ్యర్థాల సేకరణ, విద్యుత్ వినియోగం, పచ్చదనానికి ప్రాధాన్యత ఇలా దాదాపుగా 10 విభాగాల్లో పరిశీలించి మార్కులు ఇస్తారు. వేములవాడ ఏరియా ఆసుపత్రి రాష్ట్ర బృందం జులై 26న తనిఖీ జరుపగా, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో నిలిచి ఏరియా ఆసుపత్రికి ప్రభుత్వం 15లక్షల నగదు బహుమతి అందజేస్తారు. ఈ నగదు బహుమతి ఆసుపత్రి అభివృద్ధి నిమిత్తం వాడుకోవాల్సి ఉంటుంది.



**మరింత బాధ్యత పెంచింది:**
**సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, ఆర్ఎంఓ డాక్టర్ సంతోష్ చారి**

వేములవాడ ఏరియా ఆసుపత్రికి కాయకల్ప అవార్డు రావడం సంతోషంగా ఉంది. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రోత్సాహంతో సాధించగలిగాం. సిబ్బంది అందించిన సహకారం కూడా వెన్నంటి ఉంది. అవార్డుతో మాపై మరింత బాధ్యత పెరిగింది.

# బతుకమ్మ గాట్ల వద్ద లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** బతుకమ్మ సంబరాలు జరిగే బతుకమ్మ గాట్ల వద్ద లోటుపాట్లు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి ఆదేశించారు. మంగళవారం గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. బతుకమ్మల పర్వదినం మొదలయినందున బతుకమ్మ గాట్ల వద్ద తీసుకోవల్సిన చర్యలు మరియు దసరా పండుగకు తీసుకోవల్సిన పలు చర్యలపై కులంకుశంగా వివరించారు. ఏలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ రాజేందర్, ఎంపీఓ రాజేశ్వర్‌గౌడ్‌లతో పాటు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి ఆర్జీ 2లో 59శాతం బొగ్గు ఉత్పత్తి

- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో సెప్టెంబర్ మాసానికి సంబంధించి లక్ష్యాలలో 9లక్షల టన్నులకు గాను 5,30,075 టన్నులతో 59శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆర్జీ 2 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 6 నెలలో కాలంల 36,11,300 టన్నులకు గాను 39, 34,486 టన్నులతో 109శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు. ఓబి తొలగింపు లక్ష్యాలలో 32,44,000 క్యూబిక్ మీటర్లకు గాను 15,30,212 క్యూబిక్ మీటర్లతో 47శాతంగా సాధించినట్లు తెలిపారు. అధిక వర్షాల కారణంగా ఓబి తొలగింపులో వెనుకబడిన రాబోయే రోజుల్లో ఏరియాకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికలుసిద్ధం చేయాలనని, ఆర్జీ 2 ఏరియాను అన్నింట ముందుంచేలా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అఫిషియేటింగ్ ఎస్ఓటూజీఎం సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డివైఎస్ఈ రాజన్న, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, మీడియా ప్రతినిధులున్నారు.

# నేత కుటుంబంలో ఆణిముత్యం

- డిఎస్సీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** నేత కుటుంబానికి చెందిన ఓ ఆణిముత్యం డిఎస్సీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది. సిరిసిల్ల పట్టణానికి చెందిన నామ శ్రీలత డిఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్‌లో 76.23 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది. ఇప్పటి వరకు డిఎస్సీలో ఫిజికల్ సైన్స్ విభాగంలో ఈ స్థాయి మార్కులు పొందిన వారు ఎవరు లేరని ఫిజికల్ సైన్స్ సీనియర్స్ చెబుతున్నారు. జడ్పీహెచ్ నెహ్రూనగర్‌లో 2007-08లో పదవ తరగతి చదివిన శ్రీలత నారాయణఖేడ్ దగ్గర మండల పరిషత్ పాఠశాలలో ఎస్‌జిటిగా పని చేస్తుంది. 2024 డిఎస్సీలో సొంత జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి మొదటి ర్యాంకు రాష్ట్ర స్థాయిలో రావడంతో శ్రీలతకు పాపా సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ పంటపై

# అవగాహన సదస్సు నిర్వాహణ

- జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం తెలుకుంట రైతు వేదికలో మంగళవారం రోజున రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంట యాజమాన్యం రైతులకు వివరించారు. అలాగే జూలపల్లి మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టరు అప్డేట్ చేసుకోవాలి.స్టాక్ సేల్స్ ఈపాస్‌లో ఎంటర్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి టి.ప్రత్యూష,విస్తరణ అధికారులు రాకేష్,శ్రీవాణి,కిరణ్మయి,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి పరిశుభ్రతకు అందరి సహకారం అవసరం

- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణ పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలోని జెండా చౌరస్తా వద్ద ట్రినిటి డిగ్రీ విద్యార్థులచే నృత్య ప్రదర్శన, చెత్తపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. మున్సిపల్ చైర్ పర్సన్ పావురాలను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇండ్లలో నుంచి వచ్చే చెత్తను తడి, పొడి చెత్తగా వేరే చేసి పారిశుద్ధ్య సిబ్బంది అందజేయాలని, చెత్తా చెదారాన్ని రోడ్లపై వేయరాదని అన్నారు. పట్టణ ప్రజల అవగాహన కోసం ట్రినిటి డిగ్రీ విద్యార్థులచే ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించడం పట్ల మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ట్రినిటి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నీత రెడ్డిని అభినందిస్తూ అనంతరం విద్యార్థులచే మున్సిపల్‌సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెనేజర్ శివ ప్రసాద్, టిపిఎస్ వినయ్, జూనియర్ అసిస్టెంట్లు ఆరెపల్లి సురేందర్, దేవానంది రమాకాంత్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.






# నాయి బ్రాహ్మణ యువగళం ఫౌండేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల





**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** కరీంనగర్ కిసాన్‌నగర్‌లోని ఒక కమ్యూనిటీ హాల్లో మంగళవారం నాయి బ్రాహ్మణ యువగల పౌండేషన్ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ శాసన సభ్యుడు గంగుల కమాలకర్ హాజరయ్యారు. మొదటగా హాల్ సమీపంలో ఉన్న కాళీమాత ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు ఆయన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగులకు వేద పండితులు తీర్ధ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. నాయిబ్రాహ్మణ యువగళం ఫౌండేషన్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బిసిల కొరకు బిసి బంధు, దళితుల కొరకు దళిత బంధు వంటి గొప్ప కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులు ఎన్నో ఏళ్లుగా క్షవర వృత్తి మీదనే ఆధారపడి షాపులలో పనిచేసుకునే వారని తెలిపారు. క్షవర వృత్తి మీదనే ఆధారపడి షాపులలో పనిచేసుకునే వారని తెలిపారు. అయితే బిసి బంధు పథకం ద్వారా నాయి బ్రాహ్మణులు సొంతంగా క్షవర శాలలను ఏర్పాటు చేసుకునేందుకు లక్ష రూపాయలను కెసిఆర్‌గారు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. నా చేతుల మీదుగా ఎంతో మందికి లక్షల రూపాయల చెక్కులను అందజేసినట్లు ఆయన గుర్తు చేశారు. అయితే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలన్నింటినీ రద్దు చేసిందనీ ఆరోపించారు. వెనుకబడిన తరగతుల ప్రజలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ ఈ పథకాలను కొనసాగించాల్సిందని డిమాండ్ చేశారు. బిసిలకు సంఖ్యాపరంగా రాజ్యాధికారం వస్తేనే బిసిల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అదే విధంగా నాయి బ్రాహ్మణులు యువగలం ఫౌండేషన్ పేరుతో నిర్వహించే కార్యక్రమాలు నాయి బ్రాహ్మణులకు ఎంతో మేలు చేసే విధంగా ఉందని మానవ సంబంధాలు పెంపొందిచుకునేందుకు, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో కృషి చేస్తాయని తెలిపారు. నాయి బ్రాహ్మణ యువగళం ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు,కార్పొరేటర్లు, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ హనుమాన్ నగర్‌లో ఉన్న బ్లూబెల్స్ పాఠశాలలో మంగళవార ముందస్తు బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా బంతి మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు.బతుకమ్మ పండుగ విశిష్టతను పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్‌రెడ్డి వివరించారు. ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ అన్నారు. తొమ్మిది రోజులపాటు ఆడిపాడి గౌరిదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం ఈ బతుకమ్మ పండుగ అని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చారు. అనంతరం అందరూ బతుకమ్మలు ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్దుల తల్లిదండ్రులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.

## కాకతీయ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని కట్టారాంపూర్‌లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలు చాలా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ బతుకమ్మ పండుగ సంబురాలకు విద్యార్థినీలందరు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ పాడుతూ ఈ వేడుకలను విజయవంతం చేశారు. ఈ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ సతీమణి, గున్నాల అర్చన అమ్మవారి విగ్రహానికి పూలమాలవేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక అని తెలిపారు. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ అని స్పష్టం చేశారు. తొమ్మిది రోజుల పాటు ఆడిపాడి గౌరి దేవిని అత్యంత భక్తి శ్రద్దలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని వివరించారు. బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే పూలకు కూడా ఒక విశేషం ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే గొప్పపండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతికుమార్, అర్చన, అధ్యాపక బృందం, విద్యార్దులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

### ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల పరిధిలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. వీరు మాట్లాడుతూ విద్యార్థులు పక్రృతి ఒడిలో లభించే నాచురల్ పువ్వులను సేకరించి బతుకమ్మగా పేర్చి సాంప్రదాయ ఉయ్యాల పాటలతో ఆడిపాడారని అన్నారు. ప్రత్యేకమైన దుస్తులను ధరించిన విద్యార్థులు, మహిళా అధ్యాపక బృందం బతుకమ్మ సంబరాల్లో నిమగ్నమయ్యారు. డీజే పాటలతో కాకుండా సహజమైన ఉయ్యాల పాటలతో మోడల్ స్కూల్ ఆవరణం అంతా సందడిగా మారిపోయింది. అనంతరం విద్యార్థులకు వీధి కుక్కల బెడద-నివారణ మార్గాలు అనే అంశం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం వీధుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే క్రమంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, వీలైనంత వరకు కుక్కల జోలికి పోకుండా ఉండాలని, అజాగ్రత్త వలన ఒకవేళ కుక్క కరిస్తే వెంటనే హాస్పిటల్‌కు వెళ్ళి చికిత్స చేయించుకోవాలని ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ కోరుతున్నారురు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, మోడల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వెలిచాల రాజేందర్‌రావు పరామర్శ



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రనీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు హైద్రాబాద్‌లోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులతో రాజేందర్ రావు మాట్లాడారు. పురుషోత్తం రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజిలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.వరలక్ష్మి ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగను చాలా ఉత్సాహంగా అందరూ జరుపుకోవాలని తెలిపారు. వివిధ రకాల పువ్వులు, తీపి పదార్ధములతో కళాశాలలోని సిబ్బంది విద్యార్థినులు ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకల్లో కళాశాల మహిళా సాధికారత విభాగం డాక్టర్ బి.రజినీదేవి, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు

## రెడ్డి జేఏసి అధ్యక్షుడిగా సుదర్శన్‌రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ఉమ్మడి జిల్లా రెడ్డి జేఏసి అధ్యక్షుడిగా వంశ సుదర్శన్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా చిందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలను నియమిస్తూ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి, నియామకపు పత్రాలు అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆర్బివిఆర్‌ఆర్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో జరిగిన సమావేశంలో ఈ నియామకపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసి రాష్ట్ర సహాధ్యక్షుడు కొంపల్లి రాఘవరెడ్డి, రాష్ట్రకార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి, రెడ్డి జేఏసీ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర అనిల్‌కుమార్‌రెడ్డి, కంది శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కర్ర అశోక్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.



## బీర్‌పూర్ జూనియర్ కాలేజీలో ఘనంగా ప్రెషర్స్‌డే సంబరాలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో జూనియర్ కళాశాలలో ప్రెషర్ పార్టీ ఘనంగా సంబరాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలతో అల్లరిస్తూ కొత్తతరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వి.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు జూనియర్ సీనియర్ తేడా లేకుండా అందరికీ సమానంగా కలిసిమెలిసి ఉండాలని ఉద్దేశంతో ప్రెషర్స్ పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి.రామకృష్ణ,జగిత్యాల జిల్లా ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షుడు రమేష్‌బాబు,ప్రిన్సిపల్ నాగభూషణం,మల్లయ్య,టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు విద్యార్థులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విదేశాలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

దుబాయ్ దేశంలో బైక్ రైడర్స్ ఉద్యోగాల కోసం టామ్ కామ్ జగిత్యాల జిల్లాలో 5న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు.ఈ ఉద్యోగాలకు నెలకు సుమారు రూ.65వేల వేతనం ఇవ్వబడుతుంది.ఈ ఉద్యోగాలకు దుబాయ్ వెళ్లాలి.ఔత్సాహిక అభ్యర్థులు తప్పనిసరిగా టువీలర్ ఇండియన్ డ్రైవింగ్ లైసెన్స్,పాస్‌పోర్టు కలిగి 21 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు అర్హులు.పూర్తి వివరాలు దిగువన ప్రకటనలో వివరించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన వివిధ కుటుంబాలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.బీర్‌పూర్ గ్రామంలోని తెలుగు ప్రభ విలేకర్ చిర్నేని శ్రీనివాస్ తండ్రి చనిపోగా వారి కుటుంబాన్ని మరొకరి కుటుంబాన్ని తుంగూర్ గ్రామంలో పలాజీ జయమ్మ యశోధ వెంకటేశం,మేర రవిలు ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు .రంగసాగర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలను పరామర్శించారు.వెంట బీర్‌పూర్ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సంరక్షణ మన బాధ్యత వేతనంతో పాటు పిఎఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అందజేయాలి

**కార్మికులను కుటుంబ సభ్యుల వలే భావించాలి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికుల సంరక్షణ బాధ్యత మనందరిపై ఉన్నదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో మంగళవారం జగిత్యాల మున్సిపాలిటీ పారిశుద్ధ్యం కార్మికుల వైద్య శిబిరం హెల్త్ ఇఎస్ఐ అండ్ పిఎఫ్ క్యాంప్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దున లేవగానే మన కండ్లముందు కనిపించేది పారిశుద్ధ్య కార్మికులు డెంగ్యూ,ఇతర విషజ్వరాలు బారిన నుండి రక్షించేది పారిశుద్ధ్య కార్మికులు అలాంటి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కారంలో మనం చొరవ చూపాలని వారికి ప్రతినెల 1వ తేదిన జీతాలు వచ్చేలా కమీషన్ చూడాలని అది మన బాధ్యత అని అన్నారు.అలాగే పిఎఫ్‌తో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ పారిశుద్ధ్య కార్మికులకు అందరికీ చేయించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి,మున్సిపల్ కమీషనర్ కౌన్సిలర్ దుర్గయ్య,కౌన్సిలర్ జయశ్రీ,కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్,మొగిలి రజనీకాంత్,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



## గల్ఫ్ కార్మికుల ఎన్నో రోజుల కల ఎన్నారై పాలసీ

**ప్రభుత్వానికి,కృషిచేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ధన్యవాదాలు**

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో పరామర్శలో భాగంగా పర్యటిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి బీర్‌పూర్ మండల గల్ఫ్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఎన్నో రోజుల గల్ఫ్ కార్మికుల కల ఎన్ఆర్ఐ పాలసీ ప్రకటించినందుకు గాను ఆనందంతో గల్ఫ్ కార్మికులంతా ప్రభుత్వానికి ఎన్నారై పాలసీ గురించి అసెంబ్లీలో ప్రతిసారి గర్జించి గల్ఫ్ కార్మికుల తరపున మాట్లాడి చివరకు పాలసీ సాధనకు కృషి చేసినందుకు మండల గల్ఫ్ కార్మికులు ఆనందోత్సవాలతో కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండలం రిటర్న్ గల్ఫ్ కార్మికులు,గల్ఫ్ సామాజిక సేవలు ఆడెపు వెంకటేష్,చెర్పురి సుభాష్‌యాదవ్,పొన్నం రమేష్‌గౌడ్,లచ్చన్న,శ్రీనివాస్,వివిధ గ్రామాల గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

## జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా సిని హీరో చిరంజీవి అభిమానుల సంఘ నాయకుడు జగిత్యాల పట్టణంను చెందిన కనపర్తి రవి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధికంగా 70 సార్లు రక్తదానం చేసిన సందర్భంగా మిత్రులు,శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## దసరా అడ్వాన్స్‌గా రూ.10వేలు చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, ఆయా విభాగాల్లో పని చేస్తున్న వారికి దసరా అడ్వాన్స్‌గా 10వేల రూపాయలు చెల్లించాలని డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్ దినేష్, నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య డిమాండ్ చేశారు. అడ్వాన్స్ చెల్లించేందుకు కృషి చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీని వారు కోరారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులందరికీ పే స్లిప్స్ ద్వారా జీతాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రూప్‌సొసైటీ నిధులు ప్రతీ ఒక్క కార్మికునికి లెక్క తెలియజేసి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## కార్పొరేషన్ చైర్మన్‌ల సమావేశంలో పాల్గొన్న జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త.

టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన అన్ని కార్పొరేషన్‌ల చైర్మన్‌ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో మాట్లాడారు. వివిధ కార్పొరేషన్ ద్వారా ప్రజలకు చేయాల్సిన పనులు, తదితర విషయాలపై చర్చించారు.




## అర్హులైన రైతులందరికీ వెంటనే రుణమాఫీ అమలు చేయాలి

**తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన రైతు లందరికీ ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిందని,ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు సిఎం రేవంత్‌రెడ్డి రెండు లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు.పలు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాని వారిని గుర్తించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని అన్నారు.రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని,కొత్త రుణాలు మంజూరు విషయంలో సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్‌నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గడిచిన ఆరు నెలల్లో ఆర్‌ఎఫ్‌సిఎల్ నుంచి 617600.43 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఏప్రిల్ 2024 నుంచి సెప్టెంబర్ 2024 వరకు గడిచిన ఆరు నెలల్లో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి 617 600.43 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరిగినట్లు సిజిఎం ఉదయ్ రాజహంస తెలిపారు. ఇందులో 216 036.45 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 56481.30 మెట్రిక్ టనులు, కర్ణాటకకు 133897.77 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 66 436.92 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌ఘఢ్‌కు 43869.06 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 46529.91 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 54349.02 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని వివరించారు. ఉత్పత్తిని సాధించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులను సిజిఎం ఈ సందర్భంగా అభినందించారు.

## విశ్వ భారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

విశ్వ భారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని విశ్వభారతి, రామగుండంలోని నవోదయ హైస్కూల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్స్‌లో ముందస్తుగా ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, వారి సతీమణి సంధ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు. సుమారు వెయ్యి మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ బతుకమ్మలతో తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను బతుకమ్మ పాటల ద్వారా తెలిపారు. చక్కగా బతుకమ్మలను తయారు చేసిన విద్యార్థులను, పేరెంట్స్‌ను అభినందించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్, ఇన్‌ఛార్జిలు పోగుల జగన్, అడిచర్ల శ్రీనివాస్, మ్యూల మధూకర్, నోయల్ జోసెఫ్ తదితరులున్నారు.

# కార్మికులను గంధరగోళానికి గురి చేస్తున్న కొన్ని కార్మిక సంఘాలు

**- గుర్తింపు సంఘం ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి లాభాల వాటా విషయంలో తప్పుడు ప్రచారాలతో కార్మికులను కొన్ని కార్మిక సంఘాలు గంధరగోళానికి గురి చేస్తున్నాయని గుర్తింపు సంఘం ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఓసిపి 3 కృషి భవన్, బేస్ వర్క్‌షాప్‌లో ఎఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం గేట్ మీటింగ్‌లు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగాసింగరేణిలో 2000 సంవత్సరంలో కెఎల్ మహేందర్ నాయకత్వంలో లాభాల వాటా సాధించుకోవడం జరిగిందని అన్నారు. గత 25 సంవత్సరాల నుంచి లాభాల వాటా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గతంలో యూనియన్ నాయకులతో సంప్రదించి ముఖ్యమంత్రి వాటాను ప్రకటించే వారని, కానీ గత 12 సంవత్సరాల నసుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత యూనియన్‌తో సంబంధం లేకుండా వాటా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. కానీ కొన్ని యూనియన్‌లు తెలిసి తెలియన బోడగుండు మీద వెంట్రుకలు లెక్క పెట్టిన చందంగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. కార్మికులకు నష్టం జరిగే విధంగా ఎఐటియుసి ఏనాడూ చేయని, కార్మిక సంఘాల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. ఈ సమావేశం ప్రాజెక్ట్ కార్యదర్శి ఎజ్జ రాజయ్య అధ్యక్షతన జరుగగా, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, నాయకులు అన్నా రావు, శాంసన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మహేందర్, ఎ.రవికుమార్, సిహెచ్.శంకర్, మహేందర్, కుమారస్వామి, కె.రవీందర్, ఇ.సదయ్య తదితరులున్నారు.

# బిరుదు ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిసి ముద్దుబిడ్డ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ బిరుదు రాజమల్లు 74వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని బిరుదు నివాసంలో ఆయన జయంతి వేడుకలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ బిరుదు రాజమల్లు ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఆయనతో నియోజక వర్గంలో ప్రతి ఒక్కరికి దగ్గర సంబంధాలున్నాయని, తనకు 40 ఏళ్ల అనుబంధం బిరుదు రాజమల్లు అన్నతో ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఆయన మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని, కింది స్థాయి కార్యకర్త నుంచి ఎమ్మెల్యే వరకు ఎన్నో పదవులు అనుభవించి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. బిరుదు రాజమల్లు మొదటి వర్ధంతిన ఆయన విగ్రహాన్ని పట్టణంలో స్థానిక పూసాల రోడ్డులో నెలకొల్పుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి తాను, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని ఎమ్మెల్యే విజయ రమణా రావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు సతీమణి బిరుదు సుశీల, తనయుడు కోడలు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అంతటి అన్నయ్య గౌడ్, సారయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, శ్రీగిరి శ్రీనివాస్, రాజలింగం, అబ్బయ్య గౌడ్, ఈర్ల సురేందర్, కుమార్, కిషోర్, రఫీక్, మోబిన్ తదితరులున్నారు.

## క్రిసెంట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న క్రిసేంట్ పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజాహతుల ఆయాజ్ సిఈవో తహబిలాల్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలో జరుపుకొనే పండుగలలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన స్థానము ఉందని ప్రపంచంలో ప్రకృతిని ఉత్సవం లాగా జరుపుకునే విధానం ఈ పండుగకే ఉంటుందని ఈ పండుగను 9 రోజులు జరుపుకుంటారని ఒక్కో రోజున ఒక్కొక్క పేరుతో బతుకమ్మను పిలుస్తూ నవరాత్రుల పేరిట దేశ ప్రజలందరూ ఘనంగా జరుపుకుంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బతుకమ్మను పేర్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నసీర్ ఇంచార్జ్ జాఫర్, ఉపాధ్యాయులు బైరి రాజవీరు కృష్ణారెడ్డి, అలీ, నా జిమ్ పద్మజ, రమాదేవి, శ్రీలేఖ, ఆవర్ణ వర్షాన, ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆఖరి మజిలీ యాత్రకు ఆర్థిక సహాయం అందించిన మల్లేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 2వ డివిజన్ పీకే రామయ్య కాలనీలో నివాసముండే ప్రేమ్ లాల్ సబర్ (35) సంవత్సరాల యువకుడు మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు దినసరి కూలీగా పని చేస్తూ భార్యపిల్లలను పోషించుకుంటూ జీవనం కొనసాగించాడు. నిరుపేద కుటుంబం కాగా, మృతుని అంతిమయాత్రకు సహాయం కావాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్‌కు ఫోన్ చేసి సహాయం కోరగా, సహాయాన్ని అందజేశారు.

## మండలంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

ఎలిగేడు, ప్రభాతవార్త :



తెలంగాణ పూల పండుగగా పేరు పొందిన బతుకమ్మ పండుగను మంగళవారం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మలు పేర్చి సంబరాలు చేసుకున్నారు. తొమ్మిది రోజులు వివిధ రకాల పూలతో బతుకమ్మను ఆడి చెరువులో నిమగ్నము చేస్తారు. విద్యార్థులు, విద్యార్థినీలు ఆడిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, స్వశక్తి సంఘాల మహిళలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని యూనివర్శిటీ పిజి కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ హాజరై బతుకమ్మ విశిష్టత తెలియజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ముందు తరాలకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ రవి, రమేష్ రెడ్డి, అజయ్ కుమార్, సావిత్రి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై.ప్రసాద్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలను ఆట పాటతో జరుపుకున్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## స్పందనలో అవగాహన, వ్యాస రచన పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంపై యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన మోడల్ హైస్కూల్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, రాగి, స్టీల్ వాటిలలో నీరు తాగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఇతర అంశాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కమిషనరేట్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ సూపర్ వైజర్ అడప సోమేష్, గంధం నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

## మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



దసరా పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ ఆధ్వర్యంలో తన తండ్రి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు జ్ఞాపకార్థం ఆయన జయంతిని పురస్కరించుకొని కార్మికులకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా హాజరు కాగా, ఆయన చేతుల మీదుగా కార్మికులకు బట్టలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

## ఘనంగా బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని అయ్యప్ప గుడి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు బిరుదు రాజమల్లు 74వ జయంతి వేడుకలను మున్సిపల్ కౌన్సిలర్, న్యాయవాది ఉప్పు రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను జరిపారు. పెద్దపల్లి పట్టణంలో ఏదైనా చౌరస్తాలో బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహం పెట్టేందుకే తీర్మానించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు అభిమానులు గోపగాని సారయ్య గౌడ్, ఉప్పు రాజు, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, శ్రీమాన్, జడల సురేందర్, జాహిద్ హుస్సేన్, కొమ్ము శ్రీనివాస్, జగదీష్, తూముల శ్రీనివాస్, గండు రంగన్న, తాజ్, కళ్యాణ్ తదితరులున్నారు.



# సిద్దార్థ లో బతుకమ్మ వేడుకలు.... లక్కీడిప్ డ్రా బహుమతులు

–సాంస్కృతిని విద్యార్థులకు పరిచయం చేయాలి

– సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వ హించారు. తంగేడు, గునుగు, పట్టుకుచ్చు, బంతిపూలు, తదితర పూలతో ఆరుఫీట్ల ఎత్తుగల బతుకమ్మను ఆకర్షనీయంగా తయారు చేసి బతుకమ్మ పండుగను చాటిచెపుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లులు బతుకమ్మ వేడుకల్లో బాగస్వామ్యమయ్యారు. ఓ పక్క బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించగా, మరొపక్క లక్కీడిప్ డ్రా ద్వారా విద్యార్థుల తల్లులకు సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి స్వప్నలు డ్రాలో గెలుపొందిన విద్యార్థుల తల్లులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్బంగా సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి మన సాంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థి దశనుండే అవగాహాన ఉండాలని అన్నారు. బతుకమ్మ పండుగకు మన తెలంగాణ ప్రాంతంలో గొప్ప విశిష్టత ఉంటుందని, పండుగ గొప్పతనన్ని విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సుమారు నాలుగు గంటల పాటు బతుకమ్మ వేడుకలు నిర్విరామంగా కొనసాగాయి. విద్యార్థులతో పాటు వారి తల్లులు ఉపాధ్యాయులు ఆటపాటలతో మునిగితెలారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గోన్నారు.



# చొప్పదండి వార్త

## కాలినడకన భద్రాచలం వెళ్లి వచ్చిన భక్తులకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



జ శ్రేయస్సు కోసం కాలినడకన భద్రాచలం వెళ్లి శ్రీరామ చంద్రమూర్తి దర్శనం చేసుకుని తిరిగి వచ్చిన భక్తులను మార్కండేయ భజన మండలి భక్తులు శ్రీ హనుమాన్ భజన మండలి భక్తులు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన గురుస్వామి దండే రవీందర్, తొడుపునూరి రాములు ఇద్దరు భక్తులు 11 రోజులు కాలినడకన భద్రాచలం వెళ్లి తిరిగి వచ్చిన సందర్బంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీకట్ల లచ్చయ్య, కోడూరి లక్ష్మీపతి, అనుమండ్ల సుధాకర్, బోగ హరికృష్ణ, మచ్చ రమేష్, నర్సయ్య, సంతోష్, బి. చంద్రమౌళి, దండె రమాదేవి, బీమ నాథుని విజయ, పెంచికల రమాదేవి, జననిదేవి, తదితరులు పాల్గోన్నారు.

## ఎస్.ఇ.ఎస్. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చొప్పదండి ప్రభాతవార్త:



ఎస్.ఇ.ఎస్. డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళానాన్ని నిర్వహించారు. ఈ మేరకు 1993-96 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు వారికి విద్య బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అప్పటి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సదాశివశర్మ మాట్లాడుతూ మానవతా విలువలు సన్నగిల్లుతున్న ఈ రోజుల్లో మూడు దశాబ్దాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు గురువులను గుర్తించి సన్మానించడం హర్షనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్యపకులు కె. మహేశ్వర్, కరీంనగర్ ఆర్డిఒ జి. మల్లారెడ్డి, జైపాల్ రెడ్డి, రాంరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, హరిప్రసాద్, చంద్రకళ, శ్రీనివాస్, మదన్‌బాబు, రాంమోహన్, నిర్వహకులు ప్రకాష్, రాజిరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, సతీష్, కిరణ్, వెంకటేశ్వర్‌రావు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గోన్నారు.

## జాతీయస్థాయిలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



రూరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డెవలప్మెంట్ పొండేషన్ ఆద్వర్యంలో వరంగల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడల్లో మండల పరిదిలోని ఎల్ యండీ కాలనీలో గల శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు కబడ్డి,షాట్ పుట్ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటీ ప్రథమ బహు మతితో పాటుగా చాంపియన్ ట్రోపీని సాదించినట్లు గా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.క్రీడల్లో పాల్గోనే అవకాశం వస్తే వినియోగించుకొని విజేతలు అవ్వాలని అన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్దులు చదువుతో పాటుగా క్రీడల్లో రానించాలన్నారు. విజేతలను పారువల్ల రామారావు గొంటి రమేష్ తదితరులు అబినందించారు.

## సెయింట్ మధర్ థెరిస్సాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మధర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు తీరొక్క పువ్వులతో బతుకమ్మ ను సంప్రదాయబద్దంగా పేర్చి ఆటపాటలతో బతుకమ్మ ఆడుతూ సాంస్కృతిని చాటిచెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని పండుగలపై పూర్తి స్థాయిలో అవగాహాన ఉండాలని ప్రపంచంలోనే బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మాజీ కోశాధికారి కుర్మ చలం రత్నాకర్, ఉపాధ్యాయులు విజయశ్రీ, సుజాత, అనిత, కరుణ, శైలజ, ఎస్.కరుణ,రమాదేవి,వెన్నెల, పద్మ, రేఖ, రజిత, తదితరులు పాల్గోన్నారు.

## వీణాధరిలో బతుకమ్మ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



వీణాధరి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల అవరణను మామిడి తోరణాలతో ముస్తాబు చేయగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో ప్రత్యేక అకర్షణగా నిలిచారు. తిరొక్క పువ్వులను సేకరించి బతుకమ్మ ను పేర్చి గౌరిదేవిని పూజించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ గౌరి దేవికి నారికేలం సమర్పించి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు అవగాహాన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మదుసుదన్, వనజ, సత్యనారాయణరెడ్డి, సరిత, దివ్య, కవిత, దీపిక, సాహితి, అనూష, తేజ, సువర్ణ, లక్ష్మిమాల, సౌమ్య, తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కస్తూర్బా విద్యార్థులు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులు జగిత్యాల జిల్లా స్థాయి నేషనల్ పాపులేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా విద్యాశాఖ వివిధ అంశా లపై నిర్వహించిన పోటీలలో జిల్లాస్థాయిలో మొదటి స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. ఈ మేరకు న్యూట్రిషన్ ఫుడ్ అండ్ వెల్ బీయింగ్, రోల్ ప్లే పోటీలలో జిల్లా స్థాయి తో పాటు రాష్ట్రస్థాయికి కూడా పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి హర్షిణి, రశ్మితాశ్రీ, నక్షత్ర, అఖిల, అక్షిత లు ఎంపికైనట్లు వివ రించారు. అంతేకాకుండా తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ప్రదర్శనలో పాఠశాలకు చెందిన సన్విత, నిఖిత మూడవ బహుమతి తో పాటు 1000 రూపాయల నగదు పారితోషికాన్ని అందు కున్నట్లు ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను మెమొంటోలు, ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.



## నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో నిర్వహిస్తున్న పిఎమ్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశం కోరుతూ 2024-25 సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న వారు వచ్చే సంవత్సరం 9వ తరగతి ప్రవేశానికి ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్నవిద్యార్థులు 11వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ మంగతాయరు తెలిపారు. ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకొనుటకు చివర తేది అని ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 02, 2025 సంవత్సరంలో ఉంటుందని తెలిపారు.

## పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలోని సనుగుల, మర్రిగడ్డ, లింగంపేట, ఎన్గల్ ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గునుగు, తంగేడు, బంతితోపాటు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం సమీపంలోని చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జితేందర్, భార్గవి, కృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, గుండబోయిన శ్రీనివాస్, చిందం లక్ష్మణ్, పావని, జాకీర్, మహేష్, బనాజీ, ఈగ శ్రీనివాస్, మంద శ్రీనివాస్, వంగ తిరుపతి, అమృత లాల్, అనిత విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో బతుకమ్మ సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబురాలను ఘనంగా జరిపారు. మండలంలోని కట్టలింగంపేట, మర్రిగడ్డ, మల్యాల, బండపల్లి, మూడపల్లి తదితర గ్రామాల్లో అంగన్వాడీ ఉపాధ్యాయులు బతుకమ్మలను పేర్చి సంబురాలను జరిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఎస్సి లో ఫలితాల్లో జిల్లా 4వ ర్యాంక్ సాధించిన గుంపుల వాసి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన సూత్రాల పద్మ కిష్టయ్య దంపతులకు జన్మించిన రాజమౌళి అతిపెద్ద కుటుంబం ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సి పరీక్షల్లో జిల్లాలో 4 వ ర్యాంక్ సాధించి చదువుకు పేదరికం అడ్డుకాదని, తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఒక నిరుపేద కుటుంబం నుండి డిఎస్సి ర్యాంక్ కొట్టిన సూత్రాల రాజమౌళికి గ్రామంలో స్నేహితులు కుటుంబ సభ్యులు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. చిన్నతనం నుండి చదువులో ఎంతో ఉత్సహంతో ముందుకెళ్ళి గుంపుల పాఠశాలలో పదవ తరగతి చదివి ఆ తర్వాత జమ్మికుంటలో ఇంటర్ పూర్తి చేసి టిటిసి ఖమ్మంలో పూర్తిచేసి హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ, హైదరాబాద్ లో ఆపై చదువుల కోసం వెళ్ళి డిఎస్సి రాశాడని, తన కుమారునికి జిల్లాలో ర్యాంకు రావడం తండ్రి కిష్టయ్య ఆనందం వ్యక్తం చేశారు.

## ఆనాథ పిల్లలకు పది వేలు అందజేసిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



తల్లి అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. తండ్రి 10 నెలల క్రిందట ఆత్మహత్య చేసుకున్నాడు. వారి ఇద్దరు పిల్లలు అనాథలైనారు. సమాచారం తెలుసుకున్న జగిత్యాల జిల్లా పట్టణ సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ కరీంనగర్ జిల్లా మానకొండూర్ గ్రామానికి వెళ్లి కొండ్ర ప్రహర్ష, కళ్యాణ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి అనాథ పిల్లలకు రూ.10వేలు అందజేసి ప్రగాడ సానుభూతి తెలిపారు.సూరజ్ శివశంకర్ పిల్లల చదువుల కోసం రూ.7 వేలు అందించారు.జగిత్యాల పట్టణం అంగడిబజార్‌కు చెందిన కీ.శే అలిశెట్టి లక్ష్మణ్ జ్ఞాపకార్థం వారి సతీమణి అలిశెట్టి గీతారాణి రూ.3 వేలు వాళ్లపిల్లలకు కలిపి 10 వేలు అందించారు.అలిశెట్టి కుటుంబ సభ్యులు,పిల్లల తాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహానీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.



భారత దేశ స్వాతంత్యం కోసం, దేశ రక్షణ కొరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన భారత దేశ వీరుల ఆశయ సాధనకు కృషి చేయలని, వారి చరిత్రను నేటి తరానికి పరిచయం చేయడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని బిజెపి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్ అన్నారు. మంగళవారం భగత్‌సింగ్ జీవిత చరిత్ర పుస్తకాలను పలువురికి అందజేశారు. చందుర్తి మండలంలో స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలు సుమారు 300 పుస్తకాలు పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. భగత్‌సింగ్, ఛత్రపతి శివాజీ, మహారానా ప్రతాప్, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్, అల్లూరి సీతారామారాజు, ఝాన్సీ లక్ష్మిభాయ్ తదితరుల చరిత్రలు నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో బతుకమ్మ సంబరాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలతో ముందస్తు బతుక మ్మ సంబరాలు వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తీరొక్క పూలు తీసుకువచ్చి బతుకమ్మలు పేర్చారు.పిల్లలు వారి తల్లులు, అంగన్వాడీ సంబరాలు జరుపుకున్నారు.పిల్లలకు బతుకమ్మ విశిష్టత గురించి టీచర్లు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,అంగన్వాడీ వర్కర్లు పిల్లలు పాల్గొన్నారు.

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై రౌడీ షీట్ కేసు నమోదు

**- సిఐ వరంగంటి రవి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాసపల్లి తిరుపతి అలియాస్ వెంకటేష్ గత కొన్ని సంవత్సరాలుగా అటు గ్రామంలోను... ఇటు మండలంలోను పలు సంఘటనలలో స్థానిక పంచాయతీలలో దురుసుగా ప్రవర్తిస్తూ ఎదుటి వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఇసుక రవాణా లో మాఫియా గా మారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, అతని పై గతంలో పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేయబడి ఉన్నాయని పట్టణ సిఐ వరంగంటి రవి తెలిపారు. రెండు రోజుల క్రితం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో నమోదు కాగా స్థానిక పోలీసులు హుజురాబాద్ కోర్టుకు పంపగా సోమవారం కండిషన్ బెయిల్ మంజూరు అయ్యింది. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంతకం పెట్టడానికి వచ్చిన తిరుపతి అక్కడ ఉన్న పోలీసుల పై వారి విధులకు ఆటంకం కలిగిస్తూ ఇసుక రవాణా చేసినంతా మాత్రాన నాపై కేసు నమోదు చేసే అధికారం ఎవరు ఇచ్చారంటూ, తిరుపతి కి చెందిన ఇసుక ట్రాక్టర్ ను గతంలో పట్టుకున్న పోలీసుల పై తిరుపతి దురుసుగా ప్రవర్తించి అనుచితంగా మాట్లాడడంతో పోలీసు పై అధికారుల ఆదేశాల మేరకు తిరుపతి పై రౌడీ షీట్ కేసు ఓపెన్ చేసినట్లు సిఐ వరంగంటి రవి తెలిపారు. జమ్మికుంట మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని, ఇసుక ట్రాక్టర్ లు పట్టుకున్న పోలీస్ సిబ్బంది పై తిరగబడ్డ, దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. మండల పరిధిలో గంజాయి అక్రమ రవాణా ఎక్కడైన కనిపించిన, ఇసుక అక్రమ రవాణా కనిపించినా స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సిఐ తెలిపారు.

## షరతులు లేకుండా వంద శాతం రుణ మాఫీ చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

జిల్లాలోని రైతులందరికీ వంద శాతం ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడుకోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. జిల్లాలోని రైతులందరికీ రుణ మాఫీ చేయాలని కోరుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధూకర్‌తో కలిసి జిల్లా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు రఘువీర్‌సింగ్, దాసరి ఉష తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త చెట్టిపల్లి సాయి కుమార్ కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును చల్మెడ లక్ష్మి నరసింహ రావు అందజేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ.... ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాయి కుమార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. వారి వెంట మండల అధ్యక్షులు గోస్కుల రవి, సీనియర్ నాయకులు సుమన్, గడ్డం హన్మాండ్లు, వెల్మ బాల్ రెడ్డి, పరశురామ్, పండుగు తిరుపతి, నరేష్, నాగరాజ్, శంకర్, తిరుపతి, చందు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి..... ప్రాణదాతలు కండి

**- మండల విద్యాధికారి లోకిని కిషన్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



రక్తదానం చేయండి..... ప్రాణదాతలు కండి అని మండల విద్యాధికారి లోకిని కిషన్ పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లిలో మంగళవారం జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా 23 సార్లు రక్తదానం చేసి ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచిన రూరల్ మండలం విధ్యాధికారి లోకిని కిషన్ ని వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాధికారి లోకిని కిషన్ మాట్లాడుతూ.... మనిషి జీవన ప్రక్రియలో ప్రధాన రవాణా సాధనం రక్తమని, శరీరాన్ని సమతూకంలో ఉంచాలంటే రక్తం ప్రధాన్యత ఎంతో ఉంటుందని, శరీరంలోని రక్త పరిమాణం తగ్గితే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుందని, రక్తం ఎర్ర, తెల్ల రక్త కణాలు, ప్లాస్మా కలిగి ఉన్న మిశ్రమ ద్రావణం అని, శస్త్రచికిత్సలు, ప్రమాదాలు ఇతరత్రా సమయాల్లో మనిషికి రక్తం చాలా అవసరం అవుతుందని, అత్యవసర సమయాల్లో రక్తం అందించి బాధితులను ఆదుకునే వారే ప్రాణదాతలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మినారాయణ, లాకియా, ఉపాధ్యాయులు దూస సంతోష్, రవి, శ్రీధరాచారి, మధుకర్ రెడ్డి, ఆనందం, నీరజ పాల్గొన్నారు.

## అంతర్గాం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

ముందస్తు బతుకమ్మ వేడుకలో భాగంగా అంతర్గాం పాఠశాలలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాద్యాయులు ప్రధానోపాద్యాయులు సింగు సత్తయ్య,సీనియర్ ఉపాద్యాయుడు చీటి భూపతిరావు,ఉపాద్యాయులు బాలె సరోజ,ఎర్రోజు అనిత,మాడ రజనీకర్‌రెడ్డి,రాజేంధర్,ఎండి ఫక్రుద్దీన్,స్వామి,వ్యాయామ దర్శకుడు కొండపలుకుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజి విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**
జగిత్యాల మండలం రూరల్ గ్రామం లింగంపేటలో గంగరాజు రమేష్ కుమారుడు సూర్యతేజ మెడికల్ కాలేజ్‌లో ఫ్రీసీట్ రావడంతో వారి నివాసంలో సూర్యతేజను సన్మానిం చారు. వారి కుటుంబ సభ్యులను అభినందించారు. శాలివాహన కుటుంబంలో జన్మించి వ్యవసాయం చేస్తూ ఎంబిబిఎస్ చదివించడం చాలా గొప్ప విషయం అలాగే బాబుసూర్యతేజ చిన్నప్పటి నుండి డాక్టర్ కావాలి అనేకలను సాధించడం గర్వకారణం అని తదుపరి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఇంకా ఎన్నో విజయాలను సాధించాలి అని తెలిపారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లింగం పేట ప్రాంతానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి,లక్ష్మణ్,మాజీ సర్పంచులు కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులుయూత్ కాంగ్రెస్ నాయకులు



పాల్గొన్నారు.

# కేసీఆర్,కేటీఆర్‌ను తిట్టడం కోసమే జిల్లాకు వచ్చారా..?

**-మంత్రులు సీతక్కప్రభాకర్ పర్యటనతో ప్రజలకు ఏమి మేలు లేదు**
**-హైడ్రాను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అరాచకం**
**-పేదప్రజల పక్షాన హైడ్రాను బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుంది**
**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్**

**మానకొండూర్, ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులను తిట్టడం కోసమే రాష్ట్ర మంత్రలు సీతక్క, పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌నుండి జిల్లాకు వచ్చారే తప్ప..రాష్ట్ర మంత్రుల పర్యటనతో ప్రజలకు ఏమిమేలు జరగలేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బిజి.రామకృష్ణారావు విమర్శించారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శిశుసంక్షేమశాఖ, పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క, రోడ్డుభనాలశాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు మానకొండూర్ మండల కేంద్రానికి వచ్చినప్పుడు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ సమస్యలపై రాష్ట్ర మంత్రులకు రిప్రజెంటేషన్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావు బఫర్‌జోన్‌లో ఉన్నటువంటి కట్టడాలను తొలగించాలని మొదట స్వాగతించిందే బిఆర్ఎస్ అన్నారు. హైడ్రాను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపెట్టుకొని ధనికలకు కొమ్ముకాస్తు, నిరుపేద ప్రజలపై అరాచకం చేపడుతున్నారని ఆరోపించారు. హైడ్రాలో తొలగించవద్దని గర్భిణీ, చిన్నపాప వేడుకుంటూ కొంత సమయం ఇవ్వాలని గోడు వెళ్లబోసిన ప్రభుత్వం కనికరం లేకుండా ఇండ్లను ప్రభుత్వం తొలగించిందన్నారు. హైడ్రా జీవోలో ఏముందో రాష్ట్ర మంత్రులు సీతక్క తెలుసుకోకుండా మాట్లాడవద్దని సూచించారు. హైడ్రా జోవోలో చెరువులు, సరస్సులు, ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ కట్టిన అక్రమ కట్టడాలను అనుమతి లేకుండా నిర్మించిన ఇండ్లను పార్కులను తొలగించాలని జీవోలో తెలిపినప్పటికీ ప్రభుత్వం జీవోకు విరుద్ధంగా కూల్చి వేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ అధికారులకు హైకోర్టు హెచ్చరించిన పట్టించుకోకుండా ప్రభుత్వం దొంగలలాగ శనివారం, ఆదివారం రోజుల్లో కట్టడాలను తొలగిస్తున్నారని ఆరోపించారు. కొండ సురేఖపై సోషల్‌మీడాలో ట్రోల్ చేసిన వ్యక్తలపై కేసు నమోదు చేయాలని, బిఆర్ఎస్ పార్టీకి సంబంధం లేదని తెలిపారు. ప్రభుత్వానికి మహిళలపై చిత్తశుద్ధి ఉంటే ఎంతోమంది నిరుపేద మహిళలు కుటుంబాలు రోడ్డున పడకుండా వానిరి ఆదుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమం కోసం టీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కిట్టు, పంపిణీ చేస్తే కాంక్రగెస్ ప్రభుత్వం వచ్చాక కక్షపూరితంగా కేసీఆర్ కిట్టును నిలిపిచేయడం సరైంది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం సీతక్క కిట్టు పేరుతో, రాహుల్‌గాంధీ పేరుతో కిట్టును పంపిణీ చేయాలి తప్ప నిలిపివేయడం ఏంటి అన్నారు. హైడ్రాను అడ్డుకునేది బిఆర్ఎస్ పార్టీ అని పేద ప్రజలకు అండగా ఉంటు పోరాటం చేస్తామని తెలిపారు. మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టాయిలేట్ బాత్రూం లేవని, సమస్యలపై పరిష్కరించాలని రాష్ట్ర మంత్రులకు తెలిపారు. మండలంలోని ప్రధాన రహదారులు గుంతలుగా మారడంతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు.కాంగ్రెస్ పారట్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తు హైడ్రాను అడ్డుపెట్టుకొని మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, మండల నాయకులు శాతరాజు యాదగిరి, పున్నం భూమయ్య, దండబోయిన శేఖర్, రఘు, సందీప్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## కృష్ణవేణి హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసి బతుకమ్మ ఆటపాటలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెం డ్రు రమ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిణి పాల్గొని విద్యార్థినిలతో పాటు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ విద్యార్థినిలకు తెలంగాణ సంస్కృతి సంబరాల గురించి పాఠశాలల్లో తెలిసే విధంగా చేయటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జాఫర్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంటల నమోదు కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించాలి

**- ఏడిఏ అంజలి**

మంథని రూరల్ - ప్రభాతవార్త

రైతులు తమ పంటలను నమోదు చేసుకునేవిధంగా అదేవిదంగా ప్రస్తుత పంటలో వచ్చే చీడపీడల గురించి రైతులకు నివారణ చర్యల గురించి ఎప ్పటికప్పుడు అవగాహన కల్పించాలని మంథని ఏడిఏ అంజలి అన్నారు. మంగళవారం డివిజన్‌లో ఎఏ, ఎఈఓలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా సా ్థనిక వ్యవసాయ అధికారులు క్షేత్రస్తాయిలో రైతుల సమస్యలను తెలుసుకుంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోలు అనుష, శ్రీకాంత్, రామకృష్ణలతో పాటు డివిజన్‌లోని ఎఈవోలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మృతి చెందిన మహిళ కానిస్టేబుల్ కుటుంబానికి సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల పోలీస్ స్టేషన్ లో గతంలో విధులు నిర్వహించిన మహిళా కానిస్టేబుల్ తంగళ్ళపల్లి వేదశ్రీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మల్యాల పోలీస్ సర్కిల్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలాలకు చెందిన స్టేషన్ సిబ్బంది, జగిత్యాల జిల్లా మహిళా కానిస్టేబుళ్ళ వేదశ్రీ బ్యాచ్ మెంట్ మహిళా కానిస్టేబుళ్ళు కలిసి ఆమె కుమారుడు ఆకుల్ విద్యా రామన్ పేరిట 2 లక్షల 34 వేల విలువ చేసే పోస్ట్ ఆఫీస్పిక్స్డ్ డిపాజిట్ పత్రాన్ని మంగళవారం మృతురాలు వేదశ్రీ గార్డియన్ గా ఆమె తల్లి సుశీల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్, మల్యాల ఏఎస్ఐ రుద్ర కృష్ణ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, అహ్మద్ పాషా, భాస్కర్, రైటర్ నరేష్, మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి, లతా, వనిత, సంఘవి పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని శ్రీవివేకానంద పాఠశా లలో,అక్షర ఉన్నత పాఠశాలలో, తుంగూర్ జెడ్పి హెచ్ఎస్ హైస్కూల్లో బీర్‌పూర్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో బీర్‌పూర్ సూర్య పబ్లిక్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థినులు వివిధ రకాల పూలతో నిలువెత్తు బతుకమ్మను రూపొందించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాద్యాయుని ఉపాద్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘటితంగా మహిళలపై దాడులను ఎదుర్కొవాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

మహిళలపై జరుగుతున్న దాడులను సంఘటితంగా ఎదుర్కొవాలని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశా అన్నారు. గోదావరిఖని శ్రామిక్ భవన్‌లో మంగళవారం ఐద్వా జిల్లా 3వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసి మల్లు స్వరాజ్యం, సీతారాం ఏచూరి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.మహశ్వరీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇళ్ల స్థలాల సాధనకు ఐద్వా ముందుంటుందని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లా చేపట్టిన కార్యక్రమాలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐద్వా పోరాటాలు తదితర విషయాలపై సమీక్ష చేపట్టారు. భవిష్యత్‌లో మహిళల హక్కులు, రక్షణ, దాడులు తదితర అంశాలపై సమావేశంలో తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

**బుగ్గారం,ప్రభాతవార్త :**



మండలంలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్రం బోధిస్తున్న ఉపాద్యాయుడు రత్నాకర్‌రావు ఆ పాఠశాలకు 8 వేల రూపాయల విలువ గల మైక్‌సెట్‌ను మంగళవారం అంద జేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు,ఎంఈవో వెంకటేశ్వర్లు,పాఠశాల ఉపాద్యాయ బృందం అతన్ని అభినందించారు.విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు

**బుగ్గారం,ప్రభాతవార్త :**



బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు చేరుకొని వివిధ రంగుల పూలను బతుకమ్మ పేర్చి ఉత్సాహంగా పాటలుపా డుతూ బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు మోహన్‌రెడ్డి,ఉపాద్యాయులు శ్రీనివాస్,రవి ప్రసాద్, లచ్చయ్య, మనోహర్,అశోక్,రంగ శ్రీనివాస్,సతీష్,కృష్ణవేణి,అతీయ కౌసర్,అరుణ్ కుమార్ సిఆర్పీ పురుషోత్తం పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగాన్ని నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- సమస్యను పక్కదారి పట్టించేందుకే హైడ్రా డ్రామా -ఉత్సాహంగా రెండో విడత సభ్యత్వం- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. మంగళవారం రెండవ విడత సభ్యత్వ నమోదులో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు ప్రముఖులతో సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతురుణ మాఫీ, 24గంటల కరెంట్ హామీలు మాటలకే పరిమితమయ్యాయని, ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని విమర్శించారు. హామీల అమలు విషయాన్ని పక్కదారి పట్టించడం కొరకే హైడ్రా డ్రామాకు రేవంత్ రెడ్డి తెరలేపారని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని, సిఎం రేవంత్ రెడ్డిని వదలబోమని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 20వేల సభ్యత్వ నమోదు పూర్తయ్యిందని, రెండవ విడతలో మరో 80వేల సభ్యత్వాలు నమోదు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపేమైన నిర్ణయాలు విశ్వవ్యాప్తంగా ఉన్న యువతను ఆకట్టుకుంటున్నాయని, దీంతో సభ్యత్వ నమోదులో యువత పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సోగాల కుమార్, జిల్లా అధ్యక్షుడు చంద్రుటప్ల సునీల్ రెడ్డి, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి,సొమారపు లావణ్య, సభ్యత్వ నమోదు జిల్లా ప్రభారీ ఆరుముల్ల పోషం, సభ్యత్వ నమోదు జిల్లా మెంబర్స్ క్యాతం వెంకట రమణ, పోల్సాని సంపత్ రావు, మచ్చగిరి రాము

## కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న వారికే పదవులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోనీ) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించాలని కోరుతూ తన బయో డేటా, పార్టీకి అందించిన సేవలు, కార్యక్రమ వివరాలు వివరిస్తూ తన పేరును పరిశీలించాలని జలగం ప్రవీణ్ టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్‌ను కోరారు. ఇక్కడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు పొన్నాల పరశురాములు, ఆరెపల్లి బాలు, గుగ్గిళ్ల రాములు, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్ గౌడ్, విక్కీ తదితరులున్నారు.

## గాయత్రిలో అంబరాన్నంటిన ముందస్తు బతుకమ్మ సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విద్యార్థినీలు రంగు రంగుల పూలతో అలంకరించి తెచ్చిన బతుకమ్మలు అందరినీ ఆకర్షియించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని శతాబ్దాలుగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగ అనేది మన తెలంగాణ సంస్కృతికి ప్రతీకని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలతో కలిసి లయబద్ధంగా బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ప్రముఖ కళాకారిణి, సామాజిక కార్యకర్త రజితా పవిత్రన్‌లు విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి, పోషకులు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో సైకిళ్ళ పంపిణీ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్ళను లక్ష్మి లింగారావు దంపతులు పంపిణీ చేశారు. ఉప్పలపల్లి గ్రామం నుండి పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థుల సౌకర్యార్థం దాదాపు 51వేల రూపాయల విలువ గల సైకిళ్ళను 9 మంది విద్యార్థులు పంపిణీ చేశారు. అమెరికాలో స్థిరపడిన తమ కుమారులు ఎర్రబెల్లి విఠల్ రావు, విజయ్, మన్ మోహన్ రావు, ఇలా ఆర్థిక సహాయంతో సైకిళ్ళను వితరణ చేసి వారి సామాజిక సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ. రామ్ కిషన్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వాణి, ఏఏపిసి చైర్‌పర్సన్ బండారి రాధ, సంపత్ రావు, శ్రీధర్ రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉమాదేవి, రేవతి, సంపత్ కుమార్, నయీం పాషా, రామకృష్ణయ్య, షర్మిల, రాజేందర్, శ్రీధారాచారి, కొమురయ్య, ఇందిరా వాణి, కిరణ్, పాపయ్య, కోమల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వేధింపుల ఆరోపణలపై విచారణ నివేదిక సమర్పించిన ఎంఈవో

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ జూనియర్ అసిస్టెంట్ శారద పై వచ్చిన మానసిక వేధింపుల ఆరోపణలపై ప్రధానోపాధ్యాయుడు రాజమల్లయ్య పై విచారణ జరిపి నివేదికను డిఈవో కు సమర్పించినట్లు ఎంఈవో రామ్ కిషన్ రాజు ప్రకటించారు. కమలాపూర్ మండల కేంద్రం లోని జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న ఎస్. శారదను హెచ్‌ఎం రాజమల్లయ్య తనను మానసికంగా వేధిస్తున్నట్లు, తన ఫోన్ ఎత్తడం లేదని తన విధులను అడ్డుకోని జూనియర్ అసిస్టెంట్ విధులను ఇరువురు ఉపాధ్యాయులకు అప్పగించి ఇబ్బంది పెడుతున్నట్లు డిఈవో కు ఫిర్యాదు చేశారు. డిఈవో అదేశానుసారం మంగళవారం స్టాఫ్ నెంబర్స్ సమక్షంలో విచారణ చేపట్టారని ఎంఈవో తెలిపారు. ఫిర్యాదును పరిగణలోకి తీసుకోని మంగళవారం విచారణ పూర్తి చేసి డిఈవో హన్మకొండ కి పూర్తి విచారణ నివేదిక అందజేస్తున్నట్లు కమలాపూర్ మండల విద్యాధికారి ఈ. రాం కిషన్ రాజు పత్రిక ప్రకటనలో తెలిపారు.

## అంతర్గామలో అనుమానస్పద స్థితిలో యువకుడి హత్య..?

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం అంతర్గామలో రూరల్ ఎస్సై సధాకర్ కథనం ప్రకారం మంగళవారం రాత్రి అదే గ్రామానికి చెందిన నన్నపనేని విద్యాసాగర్(33) గ్రామంలో గల తన ఇంటి దగ్గరలో అనుమానస్పద స్థితిలో తలకు గాయమై మరణించడం జరిగింది.హత్యకు గురైనట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ సధాకర్ సంఘటనానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయకుండానే గొప్పలు చెప్పుకుంటున్న సిఎం రేవంత్ రెడ్డి

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రుణ మాఫీ విషయంలో ఎవరూ రాజీనామా చేయాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు రైతులందరికీ రుణ మాఫీ చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డితో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ మీటింగ్‌లో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి రైతులందరికీ రుణ మాఫీ చేస్తున్నాం మాజీ మంత్రి హరీష్ రావు ఇకరాజీనామా చేయి అంటూ మాట్లాడారని, ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయకుండానే గొప్పలు చెప్పుకుంటున్న సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు రుణ మాఫీపై వినతి పత్రం ఇస్తామని తెలిసి జిల్లాలోని అనేక మంది రైతులు తరలి వచ్చారని, ఎక్కేటి రాజయ్య అనే రైతు తనకు 35వేల రుణం మాఫీ కాలేదని చెబుతున్నాడని, దీనికి ఏమని సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ఆనాడు దేవుళ్లపై ఓట్లు పెట్టుకొని రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అనేక మంది రైతులకు రుణ మాఫీ చేయలేదని అన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ఏ వర్గానికి అన్యాయం జరగకుండా పరిపాలన జరిగిందని, అలాంటి పాలనలో ప్రజలను మభ్య పెట్టి మోసం చేసి అధికారంలోకి వచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సిఎం రేవంత్ రెడ్డి పరిపాలన రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తోందని అన్నారు. ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే కేవలం కాంగ్రెస్ పార్టీ పెద్దలే సంతోషంగా ఉండటమేనా అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు సైతం అసంతృప్తిగా ఉన్నారని, వారికి పథకాలు అందడం లేదని అన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి కళ్లు తెరిచి ప్రజల కష్టాలను గుర్తించాలని ఆయన హితవు పలికారు.మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, గంట రాములు, ఆకుల స్వామి వివేక్ తదితరులున్నారు.



## శుభోదయ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబురాలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ, దసరా సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో సంస్కృతి, సంప్రదాయానికి అద్దంపట్టేలా బతుకమ్మ సంబురాలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్‌మాట్లాడుతూ బతుకమ్మ పండుగ చరిత్రను విద్యార్థులకు వివరించారు. ప్రకృతికి, మనుషులకు ఉండే సంబంధాన్ని బతుకమ్మ పండుగ గుర్తు చేస్తుందని అన్నారు. ఎంగిలి పూలతో బతుకమ్మ పండుగ ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి, ఉపాధ్యాయులు సరిత, స్వరూప, కవిత, సందీప్, శ్రీనివాస్, పిఈటి ప్రణయ్, వాణి, కీర్తన, స్వర్ణమా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినీలు, అధ్యాపకురాళ్ళు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆటపాటలతో బతుకమ్మ ఆటలు ఆడి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదెలు కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ రాజేంద్రం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎల్. రవీందర్, డాక్టర్ ఈ. రవి, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కన్వీనర్ డాక్టర్ శ్యామల, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమా కిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, మమత, రవి ప్రకాష్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, సాయి, విద్యార్థిని, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి





**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డితో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొత్తగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం, డైరెక్టర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని వనిత, నలిని కాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ తదితరులున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మెటుపల్లి కాంగ్రెస్ నేతలు



**మెటుపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, సమాచార, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ఆయన కార్యాలయంలో మెటుపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులు విషయమై మంత్రికి విన్నవించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ జెడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిపిరెడ్డి, అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు

- దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యార్
- వేములవాడ అభివృద్ధికి పకడ్బందీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- మొదటి దశలో 70 కోట్ల నిధులతో ప్రధాన ఆలయ విస్తరణకు శ్రీకారం
- వేములవాడ ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై రివ్యూ నిర్వహించిన ప్రిన్సిపల్ సెక్రటరీ



**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** అధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ అన్నారు. మంగళవారం వేములవాడలో పర్యటించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లతో కలిసి చైర్మన్ గెస్ట్ హౌస్ లో సమావేశంలో వేములవాడ ఆలయ విస్తరణ, అభివృద్ధి, సుందరీకరణ, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. వేములవాడ ఆలయాన్ని చారిత్రాత్మక, సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు చేపట్టే పనులు, వాటి స్థితిగతులు తదితరులు అంశాల పై అధికారులు పవన్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ప్రిన్సిపాల్ సెక్రటరీ కు వివరించారు. వేములవాడ కు 35 కిమి పరిసరాలలో ఉన్న కొండగట్టు, నాంపల్లి గుట్ట, సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇతర ఆలయాలు, కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం, ఎలగందుల ఫోర్ట్, అనంత సాగర్ వాటర్ ఫాల్స్, రామడుగు కోట మొదలగు పర్యాటక అధ్యాత్మిక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ మాట్లాడుతూ..... వేములవాడ పట్టణానికి అధ్యాత్మిక శోభ తీసుకొని వచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. దేవాలయం చుట్టుపక్కల అందుబాటులో ఉన్న 36 ఎకరాల భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయం సమీపంలో అందుబాటులో ఉన్న 36 ఎకరాల స్థలంలో వసతి గృహాలు, దేవస్థానం కార్యాలయం, పార్కింగ్, క్యూ కాంప్లెక్స్, సాంస్కృతిక జోన్, బతుకమ్మ పండుగ నిర్వహణకు సాంస్కృతిక వేదిక, ఇతర అభివృద్ధి పనుల కోసం 275 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం అందించే ప్రతిపాదనలు ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకంలో వేములవాడ దేవాలయం ఎంపిక కావడం జరిగిందని, ఆ నిధులను సైతం సమర్థవంతంగా వినియోగించుకుంటూ వేములవాడ పట్టణ అధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ దేవస్థానానికి వచ్చే అత్యధిక రద్దీని అంచనా వేస్తూ అంతకుమించి రద్దీ వచ్చినప్పటికి ఏర్పాట్లు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించాలని అన్నారు. పట్టణంలోని బస్టాండ్, రాబోయే రైల్వే స్టేషన్ నుంచి దేవాలయానికి వచ్చే కనెక్టివిటీ రోడ్లు, అధ్యాత్మిక శోభ ఉండేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరగాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో ఎక్కడ కూడా ఏ వర్గం ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఎటువంటి కార్యాచరణ చేపట్టవద్దని, మన ప్రాంతంలో కొనసాగుతున్న గంగా జమునా తహసిబ్ అదే విధంగా కొనసాగేలా చూడాలని అన్నారు. పట్టణంలో దేవాలయాలకు వచ్చే విధంగా అవసరమైన రోడ్లు, ఫ్లాట్ ఫామ్స్, జంక్షన్ సుందరీకరణ, లైట్ల ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు 80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ప్రధాన దేవాలయ అభివృద్ధి 70 కోట్లతో చేపట్టాలని దీనికి సంబంధించి అధ్యాత్మికతతో కూడిన ప్రణాళికలు ముందుగా తయారు చేయాలని అన్నారు. అనంతరం పాత్రికేయులతో ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద సేవ ఆలయం దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైనా వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఆలయ విస్తరణ పట్ల సిఎం ప్రత్యేక దృష్టి సారించారని, శృంగేరి పీఠ పెద్దల ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని, మొదటి దశలో ఆలయ విస్తరణ శ్రీకారం చుట్టామని, అధ్యాత్మిక శోభతో ఉండే విధంగా ఆలయ విస్తరణ పనులు చేస్తామని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులను శృంగేరి పీఠం పండితులు భక్తుల సూచనల మేరకు చేపట్టి ముందుకు వెళ్తామని అన్నారు. గత ప్రభుత్వ హయంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో కిలోమీటర్ పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలపై ఇచ్చిన జీవో 149 రద్దు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులతో రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఆలయ అధికారులు, ఆర్కిటెక్ బృందం ప్రతినిధులు సూర్య నారాయణ మూర్తి, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా డిఎస్సి టాపర్స్‌గా ఒకే గ్రామానికి చెందిన

## ఆణిముత్యాలు.. మేఘన, యండి అక్తర్ పాషా





ఎస్.జి.టిగా ఒకరు.. స్కూల్ అసిస్టెంట్‌గా మరొకరు.. ప్రశంసల వెల్లువ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ నియామక డిఎస్సి పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన నుతారి (మేస్త్రీ)గా పనిచేసే శనిగరపు రాజు-అరుణల పెద్ద కుమార్తె అయిన శనిగరపు మేఘన వేలాది మందిలో అత్యంత ప్రతిభ కనబర్చి సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించింది. నిరుపేద, గుంట భూమిలేని కుటుంబంలో పుట్టి పెరిగిన మేఘన ఉన్నత చదువులు కష్టపడి చదివి, నిన్న గాక.. మొన్న జరిగిన డిఎస్సి పరీక్షల కోసం ప్రతినిత్యం రెండు సంవత్సరాలుగా ఆమె పడ్డ శ్రమ ఫలించడంతో మేఘనతో పాటు వారి కుటుంబంలో ఆనందం వెల్లువిరిసింది. ఇదే గ్రామానికి చెందిన కండక్టర్ అంకూస్-అమీదాల కుమారుడైన యండి అక్తర్‌పాషాకు స్కూల్ అసిస్టెంట్‌గా కరీంనగర్ జిల్లాలోనే ఇతనికి 82.60మార్కులతో జిల్లాలో టావర్‌గా నిలిచాడు. ఇటు ఎస్.జి.టిలోను, అటు ఎస్.ఏ.లోను ఒకే గ్రామానికి చెందిన ఇద్దరికి జిల్లా మొదటి ర్యాంకు రావడం వారి కుటుంబాలతో పాటు గ్రామస్తులు అదృష్టంగా భావిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామం అంటేనే.. గత 50 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ఉద్యోగాలలో వందలాది మంది ఉపాధ్యాయులు, జడ్జీలు, డాక్టర్లు, ఫారెస్టు డిఎఫ్‌వోలు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, రెవెన్యూ అధికారులు, బ్యాంకు మేనేజర్లు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, రైల్వే ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగాలకు అనేక ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ రంగంలో మన దేశంతో పాటు అనేక దేశాలలో స్థిరపడి ఉన్న ప్రతిభవంతులైన యువత ఉన్న గ్రామం ఈ మేజర్ గ్రామపంచాయితీ రాష్ట్రంలోనే ఉద్యోగనిధిగా.. నిలయంగా మారింది. దీనికి తోడు మొదటి సారిగా జిల్లాలోనే మేఘన ఉపాధ్యాయ ఎంపికలో 80.90 మార్కులతో, యండి అక్తర్ పాషాకు ఉపాధ్యాయ ఎంపికలో 82.60 మార్కులతో మొదటి ర్యాంకులు సాధించడం పట్ల చెల్పూర్ గ్రామానికి పేరు ప్రతిష్టలు రావడం పట్ల ఇదే గ్రామానికి చెందిన ఈ ఇద్దరు ఆణిముత్యాలను హుజురాబాద్ మండల మాజీ ఎంపిపి ఇరుమల్ల రాణి సురేందర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచులు ఉదయమ్రరి కృష్ణమూర్తి శర్మ, పొలంపల్లి శ్రీనివాసరెడ్డి, నేరేళ్ల మహేందర్‌గౌడ్‌లతో పాటు గ్రామానికి చెందిన పలువురు పెద్దలు మేఘన, అక్తర్‌పాషాలను అభినందించారు.

## ఘనంగా అంతర్జాతీయ వయో ఉధృతి దినోత్సవం

పాల్గొన్న అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం రోజున,అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం జగిత్యాల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ రాంబాబు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. పోషణ సంరక్షణ చట్టం గురించి,చట్టం నియమావళి గురించి వివరించారు. తరువాత కన్సీలేషన్ అధికారి హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ మెంటెనేన్స్ ట్రిబ్యునల్‌కి వచ్చిన పోషణ ఫిర్యాదులను ఆర్‌డివో పరిష్కరిస్తున్నారన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసినవారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ భారతదేశంలో కుటుంబ వ్యవస్థ ఎంతో గొప్పదని,పుట్టుక చావు మధ్యలో ఎన్నో పర్యవసనాలు చోటు చేసుకున్నాయన్నారు. వృద్ధ తల్లి దండ్రులు తమ పిల్లలపై ప్రేమ నమ్మకం అతిగా ఉండడంతో ఆస్తిని పిల్లల పేరు మీద పట్టా చేస్తున్నారని తరువాత పిల్లలు తల్లి దండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. జిల్లాలో విస్తృత సేవలు అందించిన వృద్దులను సన్మానించారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, కన్సీలేషన్ అధికారి హరి అశోక్, అదనపు జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, వయోవృద్దులు పాల్గొన్నారు.